WWW.TELUGUJYOTHIDAILY.COM
www.epapertelugujyothidaily.com
PRGI NO TGTEL/25/A2223

# తెలుగు జ్యోతి

అనుక్షణం జనం కోసం
జాతీయ దినపత్రిక

రంగారెడ్డి | సంపుటి: 02 | సంచిక: 51 | ఎడిటర్ : దువ్వల శేఖర్ యాదవ్ | గురువారం 25 జూన్ 2026 | పేజీలు : 6 | వెల : 4-00
PUBLISHED FROM : HYDERABAD, CIRCULATED TO HYDERABAD, WARANGAL,NALGONDA, KHAMMAM,RANGAREDDY, KARIMNAGAR, AMARAVATI,KADAPA,SRIKAKULAM

## ఉద్యోగుల పట్ల సీఎం చంద్రబాబు నాయుడు మానవతా దృక్పథం..

మెమో-57 చారిత్రాత్మక నిర్ణయం..
హర్షం వ్యక్తం చేసిన చీర్ల కిరణ్
అర్హులైన టీటీడీ ఉద్యోగులకు కూడా పాత పెన్షన్ అమలు చేయాలి..

**తిరుపతి :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల సంక్షేమం కోసం తీసుకుంటున్న నిర్ణయాలు అభినందనీయమని ఆంధ్రప్రదేశ్ సీపీఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు చీర్ల కిరణ్ పేర్కొన్నారు. ప్రభుత్వం విడుదల చేసిన మెమో నెం.57 ద్వారా అర్హులైన ఉద్యోగులకు పాత పెన్షన్ విధానం (ఒపీస్ ) వర్తింపజేస్తూ తీసుకున్న నిర్ణయాన్ని ఆయన హర్షం వ్యక్తం చేస్తూ స్వాగతించారు.



## రౌడీషీట్ లేకుంటే నేనూ లీడరే

- బల్దియా ఎన్నికలపైనే అందరి దృష్టి
- పోలీసులు, రాజకీయ నేతలను ఆశ్రయిస్తున్న నేరస్థులు
- రౌడీషీట్‌ను తొలగించుకునేందుకు నానాతంటాలు
- రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కార్పొరేటర్ టికెట్ కోసం వ్యూహాలు
- తమ బలాబలాలు చాటుకునేందుకు స్థానికంగా యువతను చేరదీస్తున్న తీరు

హైదరాబాద్
డబ్బులకు ఇబ్బంది లేదు. లోకల్ పలుకుబడి ఉండటంతో రాజకీయంగా వెలిగి పోవాలని ఆశ పుడుతోంది. అయితే అడ్డంకులుగా వెంటాడుతున్న పాత కేసులు స్థానికంగా రౌడీషీటర్ అనే పేరుతో తీవ్రంగా వేధిస్తోంది. త్వరలోనే హైదరాబాద్‌లోని- మిగతా3లో






## విద్యార్థులను ఉగ్రవాదులంటారా?

- వెంటనే రాజీనామా చేయాల్సిందే'
- ధర్మేంద్ర ప్రధాన్‌పై ఖర్గే ఫైర్
- నీట్ పేపర్ లీక్ నిరసనలపై కేంద్ర విద్యాశాఖ మంత్రి వ్యాఖ్యలపై రాజకీయ దుమారం
- లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు నాశనమైందని కాంగ్రెస్ అధ్యక్షుడు ఆరోపణ
- విద్యార్థుల గొంతును అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నారని కేంద్రంపై విమర్శలు

## నిర్లక్ష్యం ప్రదర్శించే నేతలపై కఠిన చర్యలు

### ఎస్ఐఆర్‌పై కాంగ్రెస్ నేతలకు సీఎం రేవంత్ హెచ్చరిక

- కాంగ్రెస్ నేతలకు రేవంత్ అల్టిమేటం!
- పార్టీ ఆదేశాలను అమలు చేయడంలో విఫలమైతే నియోజకవర్గ ఇన్‌చార్జిలను మార్చేందుకు కూడా వెనుకాడబోం
- ఓటరు జాబితాల నుంచి నిజమైన ఓటర్ల పేర్లు తొలగించే అవకాశం ఉందన్న నివేదికల నేపథ్యంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, నియోజకవర్గ ఇన్‌చార్జిలు అప్రమత్తంగా ఉండాలి
- ప్రతి నియోజకవర్గంలో మరిన్ని అవగాహన సమావేశాలు నిర్వహించాలి
- ముఖ్యంగా పేదల ఓటు హక్కులను కాపాడాల్సిన అవసరం ఉంది
- ఓటు కోల్పోతే ఇతర ప్రభుత్వ పథకాలపై కూడా ప్రభావం పడే ప్రమాదం ఉంది



హైదరాబాద్
ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై తెలంగాణ కాంగ్రెస్‌లో అలసత్వం కనిపిస్తోందా? క్షేత్రస్థాయిలో పార్టీ నేతలు ఆశించిన స్థాయిలో పనిచేయడం లేదా? ఈ ప్రశ్నలకు తాజాగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలే బలం చేకూరుస్తున్నాయి. ఎస్ఐఆర్ అంశాన్ని అత్యంత సీరియస్‌గా తీసుకోవాలని స్పష్టం చేసిన ఆయన.. పార్టీ ఆదేశాలను పట్టించుకోని నేతలపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. హైదరాబాద్‌లో బుధవారం - మిగతా3లో



## కొత్త సీఎస్‌గా సంజయ్!

- తదుపరి ప్రధాన కార్యదర్శిగా సంజయ్‌జాజు ఖరారయ్యే అవకాశం
- ప్రస్తుతం కేంద్ర సర్వీసులో ఈశాన్య ప్రాంత అభివృద్ధి కార్యదర్శి
- సంజయ్ జాజును తిరిగి తెలంగాణ రాష్ట్రానికి పంపుతూకీలక నిర్ణయం తీసుకున్న కేంద్ర ప్రభుత్వం
- కొత్త ప్రధాన కార్యదర్శి రేసులో జయేశ్ రంజన్‌తో పాటు సంజయ్‌జాజ పేర్లను పరిశీలించిన సీఎం రేవంత్ రెడ్డి..
- చివరకు జాజు వైపే మొగ్గు చూపినట్లు సమాచారం



## మోదీ కేబినెట్‌లో భారీ మార్పులు?

- త్వరలోనే భారీ పునర్వ్యవస్థీకరణ జరగనున్నట్లు జాతీయ రాజకీయ వర్గాల్లో జోరుగా ప్రచారం
- ంద్ర కేబినెట్‌లో మార్పులు, చేర్పులపై బీజేపీ అధిష్ఠానం అంతర్గతంగా విస్తృత కసరత్తు చేస్తున్నట్లు సమాచారం
- మరికొందరు మంత్రులను కూడా రాజీనామా చేయాలని పార్టీ నాయకత్వం కోరే అవకాశముందన్న ఊహాగానాలు
- కేంద్ర మంత్రివర్గంలో దాదాపు 38 మంది మంత్రుల బాధ్యతల్లో మార్పులు ఉండే అవకాశం ఉందని ప్రచారం

## ఖమేనీ అంత్యక్రియలకు మోదీకి ఆహ్వానం



- స్వయంగా లేఖ రాసిన ఇరాన్ అధ్యక్షుడు!
- ఖమేనీ అంత్యక్రియలకు మోదీకి ఇరాన్ ఆహ్వానం!
- అధ్యక్షుడు పెజెష్కియాన్ స్వయంగా లేఖ రాసిన వైనం
- జులై 4 నుంచి అంత్యక్రియల కార్యక్రమాలు
- జులై 9న మష్హాద్‌లో ఖననం

## సామాన్య ప్రజలపై పిడుగు

### సన్నబియ్యంకు రెక్కలు.. 20 శాతం పెరిగిన ధరలు!

- సన్నబియ్యం ధరలు ఇరవై రోజుల్లో 15 నుంచి 20 శాతం పైపైకి
- వివిధ రాష్ట్రాల్లో తగ్గిన ధాన్యం లభ్యత
- ఎల్‌నినో నేపథ్యంలో మిల్లర్ల అక్రమ నిల్వతో మరింత ధరలు
- ఇతర రాష్ట్రాలు, విదేశాలకు తెలంగాణ సన్నబియ్యం




హైదరాబాద్
గ్యాస్, ఇంధన, నిత్యావసర సరకుల ధరల పెరుగుదలతో లబోదిబో మంటున్న సామాన్య, మధ్యతరగతి కుటుంబాలపై ఇప్పుడు మరో పిడుగు పడింది. అదే సన్నబియ్యం. గడిచిన ఇరవై రోజుల్లో వీటి ధర ఏకంగా 15 శాతం నుంచి 20 శాతం వరకు పెరిగినట్లు మిల్లర్లు, బియ్యం వ్యాపారులు చెబుతున్నారు. - మిగతా3లో

## రైతుల చెంతకే విత్తనాలు

- రైతు వేదికల వద్ద అందుబాటులోకి
- పంటల సాగు ప్రణాళికకు అనుగుణంగా మూడు స్థాయిల్లో(గ్రామ, మండల, జిల్లా) విత్తనాల నిల్వ, పంపిణీకి సంబంధించి ప్రభుత్వం చర్యలు
- సన్న రకాల్లో అవసరం 9.54 లక్షల క్వింటాళ్లు, లభ్యత 15.64 లక్షలు
- ఇతర పంటల్లోనూ రెట్టింపు నిల్వలు
- పంపిణీకి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు

హైదరాబాద్
ఎల్‌నినో ప్రభావ పరిస్థితుల దృష్ట్యా వర్షాకాల సీజన్‌లో పంటల మార్పిడికి అన్నదాతలకు అవసరమైన మేరకు విత్తనాలను అందుబాటులోకి తెచ్చేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ చేపట్టింది. పంటల సాగు ప్రణాళికకు అనుగుణంగా మూడు స్థాయిల్లో(గ్రామ, మండల, జిల్లా) విత్తనాల నిల్వ, పంపిణీకి సంబంధించి ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. ముఖ్యంగా వరి సాగులో గతంలో మాదిరికాకుండా 7 సన్న రకాలకు మాత్రమే బోనస్‌ను ఇవ్వాలని నిర్ణయించిన సర్కారు వాటి సాగు లక్ష్యాన్ని కూడా నిర్దేశించింది. - మిగతా3లో



## ఎస్ఐఆర్‌లో పేరు తీసేస్తే రేషన్ ఇవ్వరా..?

- ఆర్టికల్ 32 కింద నేరుగా సుప్రీంకోర్టుకు రాకుండా ముందుగా కోల్‌కతా హైకోర్టును ఆశ్రయించాలని సుప్రీంకోర్టు స్పష్టం
- రేషన్ నిరాకరణ వివాదంపై కోల్‌కతా హైకోర్టును ఆశ్రయించేందుకు పిటిషనర్‌కు స్వేచ్ఛనిస్తూ వెకేషన్ బెంచ్ ఆదేశాలు



# జననేత జగదీశ్వర్ గౌడ్ జన్మదిన సందర్భంగా రక్తదానశిబిరం,ఫ్రీ మెడికల్ క్యాంపు..





**తెలుగుజ్యోతి, మియాపూర్ జూన్ 24:**

టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ పుట్టిన రోజును పురస్కరించుకుని మియాపూర్ డివిజన్ పరిధిలోని ఆర్ బి ఆర్ అపార్ట్మెంట్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మన్నేపల్లి సాంబశివ రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెడికల్ క్యాంపు, రక్తదాన శిబిరాన్ని ముఖ్య అతిథిగా జగదీశ్వర్ గౌడ్ తనయుడు యువ నాయకులు యూత్ అడ్వైజర్ వైభవ్ కృష్ణ గౌడ్ విచ్చేసి కార్యక్రమం ప్రారంభించారు. అభిమానులతో కలిసి కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజల కోసం నిరంతరం తపిస్తూ అభివృద్దే లక్ష్యంగా ముందుకు సాగుతున్న జననేత జగదీశ్వర్ గౌడ్ మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం లో అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని రక్తదానం చేశారు.

**ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు**

బెజవాడ రామ్మోహన్ రావు,రాగం మల్లిఖార్జున యాదవ్, సఫారి సత్యనారాయణ, దొడ్డసాంబశివరావు, నడిమింటీ కృష్ణ, రాచమల్ల భాస్కర్ గౌడ్ ,బాలరాజ్ ముదిరాజ్ ,శేఖర్ రెడ్డి,రవీందర్ రెడ్డి,కావూరి ప్రసాద్,అమరేందర్ రెడ్డి,మూర్తి, కనకమామిడి నరేందర్ గౌడ్, సురేందర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, తాంద్ర రామచందర్ గౌడ్ ,రవికుమార్ గౌడ్,బాబు గౌడ్, యలమంచి ఉదయ్ కిరణ్, గిరి బాబు,అమరేందర్ రెడ్డి,శివ ,యాదగిరి,రమేష్ యాదవ్,భరత్,సాయి కృష్ణ, కామినేని వాసు, ఆర్ బి ఆర్ నరసింహ, మన్నే విజయ్ ముదిరాజ్, బండారు శ్రీనివాస్ ముదిరాజ్, కె రాంబాబు, సురేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## చిత్రపురి కాలనీ వ్యవహారాల నిర్వహణకు పిక్ కమిటీ నియామకం



**తెలుగు జ్యోతి హైద్రాబాద్ జూన్ 23**

తెలుగు సినీ వర్కర్స్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్ (ప్రభాకర్ రెడ్డి చిత్రపురి కాలనీ)లో ఎన్నికలు నిర్వహించి నూతన పాలకవర్గం ఏర్పడే వరకు సొసైటీ పరిపాలనా వ్యవహారాలను నిర్వహించేందుకు కో-ఆపరేటివ్ శాఖ పర్సన్ ఇన్ ఛార్జ్ (పిక్) కమిటీని నియమించింది.కో-ఆపరేటివ్ శాఖ అధికారి చంద్రమోహన్ రెడ్డి సమక్షంలో నూతన పిక్ కమిటీ బాధ్యతలు చేపట్టింది. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు సొసైటీ పరిపాలన, నిర్వహణ, సభ్యులకు సంబంధించిన సేవలు నిరంతరాయంగాకొనసాగేందుకు ఈ కమిటీ పర్యవేక్షణ చేయనుంది.పిక్ కమిటీ లో డి.స్వామి గౌడ్ చైర్మన్గా, సంయుక్త ప్రభాకర్ రెడ్డి సభ్యురాలిగా, డి. రమేష్ బాబు సభ్యుడిగా నియమితులయ్యారు.సొసైటీ కార్యకలాపాలు సజావుగా కొనసాగడంతో పాటు ఎన్నికల నిర్వహణకు అవసరమైన ప్రక్రియలను నిబంధనలకు అనుగుణంగా సమన్వయం చేస్తూ కమిటీ తన బాధ్యతలను నిర్వర్తించనుంది.

# పుట్టుకతోనే కిడ్నీ సమస్యతో బాధపడుతున్న ఒక నెల చిన్నారికి రోబోటిక్ పైలోప్లాస్టీ సర్జరీ సక్సెస్..

**కర్నూలు యశోద హాస్పిటల్స్ ఘనత..**

**తెలుగుజ్యోతి,కర్నూలు జూన్ 24:**

,ఆంధ్రప్రదేశ్, కర్నూలు జూన్ 24: యశోద హాస్పిటల్స్ యూరాలజీ విభాగం వైద్యులు, కిడ్నీ పనితీరు తగ్గిపోయి, హైడ్రోనెఫ్రోసిస్ (హెచ్ డీ ఎన్) తో పాటు లెఫ్ట్ పెల్వి-యురేటెరిక్ జంక్షన్ అబ్స్ట్రక్షన్ అనే కిడ్నీ సమస్యతో బాధపడుతున్న నెల వయసున్న మగ శిశువుకు అత్యంత క్లిష్టమైన రోబోటిక్-అసిస్టెడ్ పైలోప్లాస్టీ సర్జరీని విజయవంతంగా నిర్వహించారు. కిడ్నీ , మూత్రనాళం కలిసే చోట అడ్డంకి ఏర్పడటం వల్ల మూత్రం సరిగ్గా బయటకు రాక, కిడ్నీ వాపుకు గురైన స్థితిలో శిశువును హాస్పిటల్లో అడ్మిట్ చేశారు. దీనివల్ల కిడ్నీ పనితీరు కూడా దెబ్బతింది. సర్జరీకి ముందు క్షుణ్ణంగా పరీక్షించిన తర్వాత, నిపుణులైన యూరాలజీ బృందం జనరల్ అనస్థీషియా ఇచ్చి చిన్నారికి రోబోటిక్ లెఫ్ట్ పైలోప్లాస్టీ సర్జరీని నిర్వహించారు.ఈ మినిమల్లీ ఇన్వేసివ్ రోబోటిక్ విధానంలో, మూత్రం వెళ్లే దారిలో అడ్డుపడిన ఇరుకైన భాగాన్ని తొలగించి, డీజే స్టెంట్ పై అత్యంత కచ్చితత్వంతో మూత్రం సాఫీగా బయటకు వెళ్లేలా దారిని పునర్నిర్మించారు. ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా సర్జరీ విజయవంతంగా పూర్తయింది, అలాగే ఆపరేషన్ తర్వాత చిన్నారి చాలా త్వరగా కోలుకున్నాడు.ఈ కేసు గురించి కర్నూలు యశోద హాస్పిటల్స్ డాక్టర్. మల్లికార్జున రెడ్డి ఎన్ (సీనియర్ కన్సల్టెంట్ యూరాలజీ ఓ రోబోటిక్ సర్జన్, మరియు క్లినికల్ డైరెక్టర్) మాట్లాడుతూ, "పుట్టుకతో వచ్చే పెల్వి-యురేటెరిక్ జంక్షన్ అబ్స్ట్రక్షన్ అనేది శిశువులలో మూత్ర విసర్జనకు అడ్డంకిగా మారే అత్యంత సాధారణ కారణాలలో ఒకటి. దీనికి చికిత్స చేయకుండా వదిలేస్తే, క్రమంగా కిడ్నీ పనితీరు దెబ్బతింటుంది. చాలా చిన్న వయసు పిల్లల్లో కూడా ఈ రోబోటిక్-అసిస్టెడ్ పైలోప్లాస్టీ సర్జరీ ఎంతో కచ్చితత్వంతో పాటు, చిన్న కోతలు, తక్కువ రక్తస్రావం, తక్కువ నొప్పి మరియు త్వరగా కోలుకునేలా చేస్తుంది. ముందస్తుగా వ్యాధిని గుర్తించడం , సకాలంలో చికిత్స అందించడం ద్వారా కిడ్నీ పనితీరును కాపాడవచ్చు మరియు అలాంటి పిల్లలు ఆరోగ్యంగా పెరిగేలా చేయవచ్చు" అని వివరించారు.అంతే కాకుండా , ఈ నెల వయసున్న శిశువుకు విజయవంతంగా చికిత్స అందించడం అనేది పీడియాట్రిక్ రోబోటిక్ యూరాలజీలో వస్తున్న ఆధునిక పురోగతిని, అలాగే అత్యాధునిక టెక్నాలజీతో పుట్టుకతో వచ్చే అత్యంత క్లిష్టమైన యూరాలజీ సమస్యలను పరిష్కరించడంలో యశోద హాస్పిటల్స్కు ఉన్న నైపుణ్యాన్ని తెలియజేస్తుంది" అని అన్నారు. హాస్పిటల్లో ఉన్నన్ని రోజులు చిన్నారి ఆరోగ్యం నిలకడగా ఉంది. ఆరు వారాల తర్వాత




స్టెంట్ను తొలగించడానికి మరల ఫాలో-అప్కు రావాలని వైద్యులు సూచించి, శిశువును పూర్తి ఆరోగ్యంతో డిశ్చార్జ్ చేశారు.యశోద హాస్పిటల్స్ లోని యూరాలజీ విభాగం, అత్యాధునిక టెక్నాలజీ మరియు మల్టీడిసిప్లినరీ విధానంతో పెద్దలు మరియు చిన్నపిల్లల యూరాలజీ సమస్యలకు అత్యుత్తమ రోబోటిక్ మరియు మినిమల్లీ ఇన్వాసివ్ సర్జరీ సేవలను అందిస్తుంది.

## ఉప సర్పంచ్ల హక్కుల సాధనకు చలో హైదరాబాద్

**ఈనెల 25న ఇందిరాపార్క్ ధర్నాను విజయవంతం చేయాలి**

**నందిగామ ఉప సర్పంచ్ల సంఘం మండల అధ్యక్షుడు ఆవులమంద శివశంకర్**

**తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జూన్ 24**



తెలంగాణ రాష్ట్ర ఉప సర్పంచ్ల ఫోరం ఆధ్వర్యంలో ఈ నెల 25న హైదరాబాద్లోని ఇందిరాపార్క్ వద్ద నిర్వహించనున్న భారీ ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నందిగామ ఉప సర్పంచ్ల సంఘం మండల అధ్యక్షుడు ఆవులమంద శివశంకర్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఉప సర్పంచ్ల సంఘం నందిగామ మండల అధ్యక్షుడు ఆవుల మంద శివ శంకర్ మాట్లాడుతూ, ఉప సర్పంచ్ల చెక్ పవర్ రద్దు చేస్తున్నారనే వార్తలపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క వెంటనే స్పందించి స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీల అభివృద్ధిలో ఉప సర్పంచ్ల పాత్ర అత్యంత కీలకమని, వారి అధికారాలను కుదించే చర్యలు గ్రామీణ పాలనకు నష్టం కలిగిస్తాయని అన్నారు. ఉప సర్పంచ్లకు నెలకు రూ.5,000 గౌరవ వేతనం, వార్డు సభ్యులకు రూ.3,000 గౌరవ వేతనం ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే ఉప సర్పంచ్లకు తగిన అధికారాలు, ప్రమాద బీమా, సంక్షేమ పథకాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.గ్రామ స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధి కార్యక్రమాల అమలులో ఉప సర్పంచ్లు కీలక బాధ్యతలు నిర్వర్తిస్తున్నారని, వారి న్యాయమైన డిమాండ్ల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఉద్యమానికి ప్రతి ఉప సర్పంచ్ సంఘీభావం ప్రకటించాలని కోరారు.ఈనెల 25న జరిగే ఇందిరాపార్క్ ధర్నాకు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆవులమంద శివశంకర్ పిలుపునిచ్చారు.

## ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా నిలిచిన మాదారం నరసింహ గౌడ్ -- హైమావతి దంపతులు





**తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జూన్ 24**

సమాజ సేవలో ఎప్పుడూ ముందుండే తాజా మాజీ కౌన్సిలర్ మాదారం నరసింహ గౌడ్, హైమావతి దంపతులు మరోసారి తమ సహృదయతను చాటుకున్నారు. కొత్తూరు మున్సిపల్ కేంద్రంలోని 9వ వార్డుకు చెందిన జంగాగాల పద్మ కుమార్తె జంగాగాల పూజ వివాహ సందర్భంగా నూతన వధువుకు దుస్తులను అందజేసి కుటుంబానికి అండగా నిలిచారు.ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించిన వారు, వారి దాంపత్య జీవితం ఆనందంగా, సుఖసంతోషాలతో కొనసాగాలని ఆకాంక్షించారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చేయూతనివ్వడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్ పాల్గొని వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.ఆళ్లగడ్డలో వైభవంగా వివాహ వేడుక.. వధూవరులను ఆశీర్వదించిన మాదారం అనురాధ కృష్ణ గౌడ్, జే అనిత శ్రీనివాస్ గౌడ్ కొత్తూరు మున్సిపాలిటీకి చెందిన బ్యాంక్ సురేష్ కుమారుని వివాహ వేడుక ఆళ్లగడ్డలో అంగరంగ వైభవంగా జరిగింది. బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, ప్రముఖుల సమక్షంలో జరిగిన ఈ వేడుక ఆనందోత్సాహాల నడుమ సాగింది.ఈ శుభకార్యానికి మాజీ ఎంపిటిసి మాదారం అనురాధ కృష్ణ గౌడ్, తాజా మాజీ కౌన్సిలర్ జే అనిత శ్రీనివాస్ గౌడ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారి దాంపత్య జీవితం ప్రేమానురాగాలతో, ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో కొనసాగాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.వివాహ వేడుకకు హాజరైన బంధుమిత్రులు, ప్రజాప్రతినిధులు నూతన దంపతులకు ఆశీస్సులు అందజేసి వారి జీవితంలో ప్రతి అడుగు విజయవంతం కావాలని కోరుకున్నారు.

# "మినీ ఇండియా"లో విద్యా సంక్షోభం

**40 మందికి క్లాస్రూమ్... 85 మంది విద్యార్థులు**
**కూర్చోవడానికి చోటు లేదు... కొత్త అడ్మిషన్లకు నో ఎంట్రీ**
**ప్రతి రాష్ట్రం.. ప్రతి జిల్లా నుంచి వచ్చిన పిల్లలతో కిక్కిరిసిన అమీన్పూర్ ప్రభుత్వ పాఠశాలలు**
**ఒక్క టీచర్కు 80 మంది విద్యార్థులు.**
**గుక్కెడు నీళ్లకు ప్రిన్సిపాల్ జేబు ఖర్చు**
**క్లాస్రూములు సరిపోక పిల్లల అవస్థలు..**
**"మినీ ఇండియా"కు విద్యా వసతులు ఎక్కడ**

**అమీన్పూర్, జూన్ 23: తెలుగు జ్యోతి**



వేగంగా అభివృద్ధి చెందుతున్న అమీన్పూర్ను "మినీ ఇండియా"గా పిలుస్తారు. కారణం తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, ఒడిశా, బీహార్, ఛత్తీస్గఢ్ తదితర రాష్ట్రాల నుంచి వేలాది కుటుంబాలు ఇక్కడ స్థిరపడ్డాయి. కానీ జనాభా పెరుగుదలకు అనుగుణంగా ప్రభుత్వ విద్యా వసతులు పెరగకపోవడంతో పాఠశాలలు తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయాయి.

**ఒక్కో క్లాస్లో ఒక్కో జిల్లా విద్యార్థి**

అమీన్పూర్ ప్రభుత్వ పాఠశాలల్లో తెలంగాణలోని మెదక్, సంగారెడ్డి, వికారాబాద్, నారాయణఖేడ్, సూర్యాపేట, నల్లగొండ, వరంగల్, కరీంనగర్ జిల్లాలతో పాటు ఆంధ్రప్రదేశ్లోని పలు జిల్లాల నుంచి వచ్చిన విద్యార్థులు చదువుతున్నారు. ఉపాధ్యాయుల మాటల్లో చెప్పాలంటే.ఏ క్లాస్ చూసినా కనీసం ఒక్కో జిల్లా నుంచి ఒక విద్యార్థి తప్పకుండా ఉంటాడు. అందుకే ఈ ప్రాంతాన్ని స్థానికులు "మినీ ఇండియా"గా అభివర్ణిస్తున్నారు.

**40 మందికి ఉండాల్సిన గదిలో 85 మంది**

విద్యాశాఖ నిబంధనల ప్రకారం 35 నుంచి 40 మంది విద్యార్థులు ఉండాల్సిన తరగతి గదుల్లో ప్రస్తుతం 80 నుంచి 85 మంది వరకు కూర్చోవాల్సి వస్తోంది. బెంచీలు సరిపోవడం లేదు. పిల్లలు ఒకరిపై ఒకరు కూర్చునే పరిస్థితి నెలకొంది. కొత్త అడ్మిషన్లు ఇవ్వలేక పాఠశాల యాజమాన్యం చేతులెత్తేస్తోంది.

**"బయట కూర్చోబెట్టినా బోర్డు కనిపించదు**

విద్యార్థుల సంఖ్య విపరీతంగా పెరగడంతో కొంతమందిని బయట కూర్చోబెట్టి బోధన చేయాలన్న ఆలోచన చేసినా, అంత మంది పిల్లలకు బోర్డు కనిపించే పరిస్థితి లేదని ఉపాధ్యాయులు చెబుతున్నారు. పిల్లలను ఎక్కడ కూర్చోబెట్టాలో తెలియక ఇబ్బంది పడుతున్నాం. అని పాఠశాల సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మంచినీళ్ల కోసం ప్రిన్సిపాల్ జేబు ఖర్చు

పాఠశాలలో తాగునీటి సౌకర్యాలు సరిగా లేకపోవడంతో విద్యార్థులకు మంచినీళ్లు అందించేందుకు ప్రిన్సిపాల్ స్వయంగా తన సొంత డబ్బులతో వాటర్ క్యాన్లు కొనుగోలు చేస్తున్నారని సమాచారం. ప్రభుత్వం నుంచి సరిపడా నిధులు లేకపోవడంతో విద్యార్థుల ప్రాథమిక అవసరాలకే ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

అంగన్వాడీలు, ప్రైమరీ స్కూల్స్లోనూ అదే పరిస్థితి

హైస్కూల్ మాత్రమే కాదు, స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లోనూ సామర్థ్యానికి మించి చిన్నారులు ఉన్నారు. 20 మంది ఉండాల్సిన చోట 30 మందికి పైగా పిల్లలను ఉంచాల్సి వస్తోందని సిబ్బంది చెబుతున్నారు. "మినీ ఇండియా"కు మినీ సదుపాయాలు కాదు... భారీ విద్యా వసతులు కావాలి తక్షణమే అదనపు




క్లాస్రూములు నిర్మించాలని, కొత్త ఉపాధ్యాయులను నియమించాలని, తాగునీరు, మరుగుదొడ్లు, ఫర్నిచర్ వంటి ప్రాథమిక సదుపాయాలు కల్పించాలని తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించకపోతే దాతలు, స్పాన్సర్లు అయినా ముందుకు వచ్చి పాఠశాలలను ఆదుకోవాలని కోరుతున్నారు.ప్రతిరాష్ట్రం నుంచి పిల్లలు వస్తున్నారు... కానీ కూర్చోడానికి చోటు లేదు" మినీ ఇండియా"గా ఎదిగిన అమీన్పూర్కు విద్యా వసతులు ఎప్పుడు? పేద విద్యార్థుల భవిష్యత్తుపై ప్రభుత్వాలు దృష్టి సారించాలన్న డిమాండ్ జోరంకుంది.

తెలుగు జ్యోతి
అనుక్షణం జనం కోసం జాతీయ దినపత్రిక



# మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులకు జైలు శిక్ష తప్పదు: ట్రాఫిక్ సీఐ శ్రీనివాసరావు

**ట్రాఫిక్ పోలీసుల హెచ్చరిక: మైనర్ డ్రైవింగ్‌పై కఠిన చర్యలు**

తెలుగు జ్యోతి న్యూస్ ఐడిపిఎల్ : జూన్ 24

మైనర్ పిల్లలకు వాహనాలు ఇచ్చి రోడ్లపైకి పంపిస్తున్న తల్లిదండ్రులు ఇకపై చట్టపరమైన చర్యలను ఎదుర్కోవాల్సి ఉంటుందని, అవసరమైతే జైలు శిక్ష కూడా తప్పదని బాలానగర్ ట్రాఫిక్ సీఐ శ్రీనివాసరావు హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ నిబంధనల అమలు లక్ష్యంగా బాలానగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఐడిపిఎల్ కాలనీ ప్రాంతంలో ప్రత్యేక వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల సందర్భంగా వాహనాల పత్రాలు లేకుండా నడుపుతున్నవారు, డ్రైవింగ్ లైసెన్స్ లేని వారు, నిబంధనలకు విరుద్ధంగా నంబర్ ప్లేట్లు లేకుండా ప్రయాణిస్తున్న వాహనదారులు, హెల్మెట్ ధరించకుండా ద్విచక్ర వాహనాలు నడుపుతున్న వారిని గుర్తించి జరిమానాలు విధించారు. ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా సీఐ శ్రీనివాసరావు మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల్లో అధిక శాతం ప్రాణనష్టాలు హెల్మెట్ ధరించకపోవడం వల్లే జరుగుతున్నాయని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తమ భద్రత కోసం తప్పనిసరిగా నాణ్యమైన హెల్మెట్ ధరించాలని సూచించారు. "మీ కోసం ఇంటి వద్ద మీ కుటుంబ సభ్యులు ఎదురుచూస్తుంటారు. ఒక చిన్న





నిర్లక్ష్యం జీవితాంతం విషాదానికి కారణం కావొచ్చు" అని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా మైనర్ల చేతికి ద్విచక్ర వాహనాలు, కార్లు అప్పగించడం చట్టరీత్యా నేరమని స్పష్టం చేశారు. మైనర్ వాహనం నడుపుతూ పట్టుబడితే అతనిపై కేసు నమోదు చేయడమే కాకుండా, వాహనం ఇచ్చిన తల్లిదండ్రులు లేదా సంరక్షకులపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మైనర్‌కు స్టేషన్ బెయిల్ లభించినప్పటికీ, తల్లిదండ్రులు మాత్రం కోర్టు విచారణను ఎదుర్కోవాల్సి ఉంటుందని, జైలు శిక్ష విధించే అవకాశం కూడా ఉంటుందని తెలిపారు. రోడ్డు భద్రత అందరి బాధ్యత అని పేర్కొన్న ఆయన, ట్రాఫిక్ నిబంధనలను పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చన్నారు. ప్రజలు తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా గౌరవించి బాధ్యతాయుతంగా వాహనాలు నడపాలని విజ్ఞప్తి చేశారు. బాలానగర్ ట్రాఫిక్ పోలీసులు భవిష్యత్తులో కూడా ఇలాంటి ప్రత్యేక తనిఖీలు కొనసాగిస్తారని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై ఎలాంటి రాజీ లేకుండా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు

# సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర' కిట్ల పంపిణీ చేసిన "ఆంధ్రప్రదేశ్ మార్కెఫెడ్ డైరెక్టర్"



ఆనందం వ్యక్తంచేస్తున్న విద్యార్థులు, తల్లిదండ్రులు....

తెలుగు జ్యోతి న్యూస్ ఆమదాలవలస నియోజకవర్గం:

బూర్జ మండలం పెద్ద పేట ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర' కిట్లను ఆంధ్రప్రదేశ్ మార్కె ఫెడ్ డైరెక్టర్ ఆనెపు రామకృష్ణ నాయుడు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యావ్యవస్థ దేశానికే మోడల్ గా, దిక్సూచిగా ఉండాలనే లక్ష్యంతో విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ కృషిచేస్తున్నారు. కార్పొరేట్ స్కూళ్లలో కంటే ప్రభుత్వ పాఠశాలల్లో విద్య తక్కువ కాదని నిరూపిం చేందుకు ఆయన చేపట్టిన చర్యలతో సర్కారీ స్కూళ్లు సరికొత్త కళను సంతరించు కున్నాయి. నాణ్యమైన, ఆకర్షణీయమైన 'సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర' కిట్లతో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు కార్పొరేట్ స్కూళ్ల విద్యార్థుల కంటే నీటుగా కన్పిస్తున్నారు. విద్యా సంవత్సరం ఆరంభం నుంచే ఈ కిట్లను పంపిణీ చేశారు. ప్రభుత్వ స్కూళ్లలో యూనిఫాం క్లాత్, పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, బూట్లు, బెల్టు వంటి వివిధ రకాల వస్తువులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పేదవాళ్ల సొంతింటి కల ను నెరవేరుస్తున్న ఇందిరమ్మ ఇంటి పథకం టి జి ఐ ఐ సి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి.

**సంగారెడ్డి పట్టణం 29,వ వార్డులో ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశంలో పాల్గొన్న నిర్మల జగ్గారెడ్డి.**

తెలుగు జ్యోతి న్యూస్ 24

జూన్ సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్.

సంగారెడ్డి జిల్లా, రాష్ట్రంలో ప్రతి పేదవాడి చిరకాల వాంఛ అయిన సొంతింటి కల కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నెరవేరుతుందని టి జి ఐ ఐ సి చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి అన్నారు. బుధవారం సంగారెడ్డి మున్సిపాలిటీ 29వ వార్డు లో ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశంలో ఆమె పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ముఖాల్లో ఆనందం చూస్తే కడుపు నిండిపోతుంది అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ ప్రతిష్టాత్మక పథకం ద్వారా లక్షల మంది లబ్ధిదారుల





సొంతంటికలను నెరవేర్చుకున్నారు అన్నారు. ఇంకా ఇందిరమ్మ ఇంటి పథకానికి దరఖాస్తు చేసుకొని లబ్ధిదారులు ఎవరైనా ఉంటే వెంటనే దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కూన వనిత సంతోష్, కౌన్సిలర్ సంగీత మహేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కూడా సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# కొడిచర్ల తాండ సభవట్ రాత్తి ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం ప్రారంభించిన గ్రామ సర్పంచ్ కోర్రశాంతి విష్ణు నాయక్



**పాల్గొన్న కొత్తూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శేఖర్ రెడ్డి**

తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జూన్ 24

అరులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లను తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తుంది ఇందిరమ్మ ఇల్లు పథకం పేదలకు నిజంగానే వరంలా మారింది సొంతిల్లు లేని నీరు పేదలకు ఇల్లు కట్టుకోవడానికి వీలుగా ప్రభుత్వం 5, లక్షల ఆర్థిక సహాయాన్ని అందిస్తుందని ప్రభుత్వ కొడిచర్ల తాండ గ్రామ సర్పంచ్ కొర్ర శాంతి విష్ణు నాయక్ అన్నారు. కొడిచర్ల తాండ కు చెందిన సభావట్ రాత్తి ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్న కొత్తూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శేఖర్ రెడ్డి, సిద్ధాపూర్ గ్రామ సర్పంచ్ బాసు నాయక్, విష్ణు నాయక్, వార్డు సభ్యులు రమేష్ నాయక్, పాత్లావత్ రవి నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# నా జీతం వారి జీవితాల బాగుకోసం గుంతపల్లి సర్పంచ్ పడమటి అనంత్ రెడ్డి.



**సర్పంచ్ గౌరవ వేతనం మొత్తం ఇద్దరు తల్లి తండ్రి లేని విద్యార్థులకు సహాయం.**
**30,000/ వేల రూపాయలు ఇద్దరు విద్యార్థుల చదువుకు అందజేసిన గుంతపల్లి సర్పంచ్ పడమటి అనంతరెడ్డి.**

తెలుగు జ్యోతి న్యూస్ జూన్ 24 సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్.

కొండాపూర్ మండల పరిధిలోని మల్లేపల్లి గ్రామంలో తల్లిదండ్రులు మల్లేష్ సునీతలు ఇటీవల చనిపోవడంతో తాత నరసయ్య, అమ్మమ్మ మానెమ్మల సంరక్షణలో ఉంటున్న పిల్లలు శృతిబి శ్యాంసన్. ఆర్థిక ఇబ్బందులతో చదువులు కొనసాగించలేక అవస్థల విషయం, తెలుసుకున్న వారికి చేయూతగా నిలిచేందుకు ముందుకు వచ్చినా పడమటి అనంతరెడ్డి. పడమటి అనంతరెడ్డి సాయంపై సర్వత్ర ప్రశంసలు కురిపిస్తున్నారు.
నా పదవి కాలంలో వచ్చిన వేతనం మొత్తం నిరుపేద విద్యార్థుల చదువుకో వినియోగిస్తానని ప్రకటించిన పడమటి అనంతరెడ్డి. తమ చదువుల కోసం అండగా నిలిచిన పడమటి అనంతరెడ్డికి ధన్యవాదాలు తెలిపిన విద్యార్థులు శృతి, సామ్సన్, తాత అమ్మమ్మలు. పడమటి అనంత్ రెడ్డి చేరదీసి వారి చదువుల కోసం 3౦,వేల రూపాయలు డబ్బులు ఇచ్చినందుకు, గ్రామ ప్రజలు అనంతరెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తూ ధన్యవాదాలు తెలియజేశారు.



# యువత వ్యాపార రంగంలో రాణించి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలి తిమ్మాపూర్ ఎస్బిఐ బ్యాంక్ పక్కన మహాలక్ష్మి టైర్స్ హబ్ ప్రారంభించిన ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి





తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జూన్ 24

యువత ఉద్యోగాలకే పరిమితం కాకుండా స్వయం ఉపాధి, వ్యాపార రంగాలపై దృష్టి సారించి విజయవంతమైన వ్యాపారవేత్తలుగా ఎదగాలని ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి అన్నారు. కొత్తూరు మండలం తిమ్మాపూర్ చౌరస్తాలో యువ పారిశ్రామికవేత్త భరత్ రెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన మహాలక్ష్మి టైర్స్ హబ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పాల్గొని సంస్థను ప్రారంభించారు. ఈ సందర్భంగా యజమానులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, గ్రామీణ ప్రాంతాల్లో యువత వ్యాపార రంగంలో అడుగుపెట్టడం అభినందనీయమని పేర్కొన్నారు. వ్యాపార సంస్థలు అభివృద్ధి చెందడంతో పాటు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే కేంద్రాలుగా మారాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని మరింత మంది యువకులు స్వయం ఉపాధి రంగంలో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ డోలి రవీందర్, మాజీ సర్పంచ్ ఏనుగు జనార్ధన్ రెడ్డి, మల్లాపూర్ సర్పంచ్ నర్సింహారెడ్డి, మల్లాపూర్ తండా సర్పంచ్ మీనాక్షి దశరథ్, మాజీ ఎంపీటీసీలు రాజేందర్ గౌడ్, మాజీ సర్పంచ్ రావి నాయక్, గ్రామ కమిటీ అధ్యక్షుడు నాగరాజు, శివకుమార్ గౌడ్, శివాచారి, వార్డ్ సభ్యులు, నాయకులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# సారిక భరత్ సాయి గౌడ్ నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి, మాజీ ఎంపీపీ యం శివశంకర్ గౌడ్,






తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జూన్ 24

కొందూరు మండల పరిధిలోని అప్పారెడ్డిగూడ గ్రామానికి చెందిన పోలేపల్లి మంజుల, మారుతి గౌడ్ దంపతుల కుమారుడు భరత్ సాయి గౌడ్ వివాహ వేడుక ఘనంగా జరిగింది. షాద్‌నగర్ పట్టణంలోని రెడ్ రోజ్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఈ శుభకార్యానికి పలువురు రాజకీయ, సామాజిక ప్రముఖులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశ్వం, మాజీ ఎంపీపీ ఎం. శివశంకర్ గౌడ్, ఎం. రాజు గౌడ్, రేషన్ డీలర్ శ్రీనివాస్ గౌడ్, చేగూర్ గ్రామ మాజీ ఉపసర్పంచ్ రెనట్ల సురేష్ గౌడ్, రిపోర్టర్ బంటారం బాలరాజ్ గౌడ్, అన్నారం నరసింహ గౌడ్, నవపేట్ తేజ, ఎం. ప్రణవ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# హాఫీజ్‌పేట్ హోటల్‌లో పన్నీర్ కర్రీలో ప్లాస్టిక్ కవర్ కలకలం



పనీర్ బటర్ మసాలలో ప్లాస్టిక్ ముక్క గుర్తించిన కస్టమర్లు శుభ్రతపై తీవ్ర ఆరోపణలు అధికారులకు ఫిర్యాదు






**తెలుగుజ్యోతి, హాఫీజ్‌పేట్ : 24 జూన్ :**

స్నేహితులతో కలిసి సరదాగా హోటల్‌కు వెళ్లి భోజనం చేద్దామని భావించిన కస్టమర్లకు అనూహ్య సంఘటన ఎదురైంది. సీఎంసీ మియాపూర్ సర్కిల్ పరిధిలోని హాఫీజ్‌పేట్ మంజీరా పైప్‌లైన్ రోడ్డులో ఉన్న శ్రీ రాఘవేంద్ర విలాస్ హోటల్‌లో బుధవారం ఈ ఘటన చోటుచేసుకుంది.ఒక కస్టమర్ తన స్నేహితులతో కలిసి హోటల్‌కు వెళ్లి పనీర్ బటర్ మసాలా, రోటీ ఆర్డర్ చేశాడు. సుమారు పావుగంట తర్వాత బేరర్ ఆర్డర్‌ను తీసుకువచ్చి వడ్డించాడు. కొంతసేపటి తర్వాత భోజనం చేస్తుండగా పనీర్ బటర్ మసాలలో ప్లాస్టిక్ కవర్ కనిపించడంతో కస్టమర్లు షాక్‌కు గురయ్యారు. ఈ విషయంపై హోటల్ సిబ్బందిని ప్రశ్నించగా నిర్లక్ష్యంగా స్పందించారని కస్టమర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో కూడా పలువురికి భోజనంలో ప్లాస్టిక్ ముక్కలు, వెంట్రుకలు వచ్చినట్లు వారు తెలిపారు. అయినప్పటికీ హోటల్ యాజమాన్యం శుభ్రత పాటించడం లేదని ఆరోపించారు. హోటల్ కిచెన్ మరియు పరిసరాలు అత్యంత అపరిశుభ్రంగా ఉన్నాయని, దుర్వాసన వెదజల్లుతోందని కస్టమర్ పేర్కొన్నారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు కూడా ఈ విషయంపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.ఈ ఘటనపై ఫుడ్ సేఫ్టీ అధికారులతో పాటు సీఎంసీ మియాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్, శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్, సీఎంసీ కమిషనర్‌కు కస్టమర్ ఫిర్యాదు చేశాడు.హోటల్ నిర్వాహకులను ప్రశ్నించగా ఇది అనుకోకుండా జరిగిందని తెలిపారు. అయితే గత రెండు నెలల్లో మూడుసార్లు ఇలాంటి ఘటనలు జరిగినట్లు ఆరోపణలు రావడంతో స్థానికులు, బాధితులు హోటల్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# తాళ్లగూడ గ్రామానికి నూతన గ్రామపంచాయతీ భవనం మంజూరు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు గ్రామస్తులు, ప్రజాప్రతినిధుల ప్రత్యేక కృతజ్ఞతలు



3 తాళ్లగూడ గ్రామ సర్పంచ్ సట్లపల్లి గోవింద్ గౌడ్



2. కొత్తూరు ఉమ్మడి మండలం మాజీ ఎంపీపీ యం శివశంకర్ గౌడ్



షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జూన్ 24**

నందిగామ మండల పరిధిలోని తాళ్లగూడ గ్రామానికి నూతన గ్రామపంచాయతీ భవనం నిర్మాణం కోసం నిధులు మంజూరు కావడంతో గ్రామంలో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. గ్రామ అభివృద్ధికి కీలకమైన ఈ భవనం నిర్మాణానికి సహకరించిన షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సట్లపల్లి గోవింద్ గౌడ్ మాట్లాడుతూ, గ్రామ ప్రజల ఎన్నో ఏళ్ల కల అయిన నూతన గ్రామపంచాయతీ భవనం నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం పట్ల ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు. గ్రామ అవసరాలను గుర్తించి అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తున్న ఎమ్మెల్యే సహకారం తాళ్లగూడ గ్రామ ప్రగతికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు.అదేవిధంగా కొత్తూరు మండల మాజీ ఎంపీపీ ఎం. శివశంకర్ గౌడ్ మాట్లాడుతూ, తాళ్లగూడ గ్రామపంచాయతీ నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం గ్రామాభివృద్ధి దిశగా కీలక అడుగని పేర్కొన్నారు. గ్రామ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ, భవిష్యత్తులో కూడా నియోజకవర్గ అభివృద్ధికి ఇదే విధంగా సహకారం అందించాలని ఆకాంక్షించారు.

నూతన గ్రామపంచాయతీ భవనం నిర్మాణంతో గ్రామ పరిపాలనా వ్యవస్థ మరింత బలోపేతం కావడంతో పాటు ప్రజలకు మెరుగైన సేవలు అందుబాటులోకి వస్తాయని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# ప్రతి గ్రామానికి ఓ పోలీస్ అధికారి కొత్తూరు సీఐ నర్సయ్య

**తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జూన్ 24**

కొత్తూరు మండలంలోని ప్రతి గ్రామంలో శాంతిభద్రతలను మరింత బలోపేతం చేయడంతో పాటు గ్రామాల పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు ప్రతి గ్రామానికి ప్రత్యేక పోలీస్ అధికారిని నియమించినట్లు కొత్తూరు సీఐ నర్సయ్య తెలిపారు. గ్రామాల్లో యువత గంజాయి, డ్రగ్స్ వంటి దురలవాట్లకు దూరంగా ఉండేలా అవగాహన కల్పించాలని, సైబర్ నేరాలపై ప్రజలను చైతన్యపరచాలని సూచించారు.

సామాజిక మాధ్యమాల్లో చట్టవ్యతిరేక పోస్టులు, వీడియోలు, ఫొటోలు షేర్ చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇతరుల మనోభావాలను దెబ్బతీసేలా పోస్టులు పెట్టడం, ఫార్వర్డ్ చేయడం కూడా నేరమేనని తెలిపారు. గ్రామాల్లో రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్లపై ప్రత్యేక నిఘా కొనసాగించాలని ఆదేశించారు.

గ్రామాల వారీగా ప్రత్యేక పోలీస్ అధికారులు:-(1) సిద్దాపూర్, చింతగట్టు తాండ -- హెడ్ కానిస్టేబుల్ గోపాల్(2)- పులిచెర్లకుంట తాండ -- కానిస్టేబుల్ హరీష్ కుమార( 3)- ఏనుగుమడుగు తాండ -- కానిస్టేబుల్ కే. హజియా( 4)- శేరిగూడ, భద్రాయపల్లి -- కానిస్టేబుల్ వై. శివరంజన్ (5)- కొడిచెర్ల -- కానిస్టేబుల్ ఏ. కుమార్( 6)కొడిచెర్ల తాండ -- హెడ్ కానిస్టేబుల్ వి. సురేష్ ( 7)- పెంజర్ల -- కానిస్టేబుల్ పి. రవికుమార్( 8)- ఇములనర్వ -- కానిస్టేబుల్ రవికుమార్ (9)- కొత్తూరు టౌన్ -- జి. శ్రీనివాస్, కే. సాయిరాం, ఎన్. వెంకటేశ్వరమ్మ (10)- తిమ్మాపూర్ -- కానిస్టేబుల్ ఎం. యాదయ్య (11)- స్టేషన్ తిమ్మాపూర్ -- కానిస్టేబుల్ శ్రీరంజన్ (12)- తీగాపూర్ -- కానిస్టేబుల్ డి. మైపాల్ (13)- మల్లాపూర్ -- హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ రెడ్డి (14)- మల్లాపూర్ తాండ, లోక్యతాండ, (15)గుడితాండ -- కానిస్టేబుల్ జగదీష్ (16)- గూడూరు -- కానిస్టేబుల్ సాయి చరణ్ (17)- మక్తగూడ, పెద్దగుట్ట తాండ -- హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ ప్రజలు తమ గ్రామాలకు నియమితులైన అధికారులతో నేరుగా సంప్రదించి సమస్యలను తెలియజేయవచ్చని సీఐ నర్సయ్య తెలిపారు. పోలీసులకు సహకరిస్తూ గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణలో భాగస్వాములు కావాలని ప్రజలకు పిలుపునిచ్చారు.



# మార్కాపురం ఈశ్వరయ్య దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న సంగారెడ్డి జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు.





సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు,

**తెలుగు జ్యోతి న్యూస్ 24 జూన్ సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్.**

సంగారెడ్డి జిల్లా, ఉమ్మడి మెదక్ జిల్లా డీసీఎంఎస్ మాజీ చైర్మన్ మల్కాపురం శివ కుమార్ వారి తండ్రి మార్కాపురం ఈశ్వరయ్య దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న జహీరాబాద్ స్థానిక ఎమ్మెల్యే మాణిక్యరావు, సంగారెడ్డి శాసనసభ్యులు చింతా ప్రభాకర్, ఆందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్, మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్, అర్జున్ కేల్ అవార్డు దళిత వాలీబాల్ క్రీడాకారుడు రవికాంత్ రెడ్డి, పైతర సాయికుమార్, సంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

# జయ రాబాద్ ఎం ఈశ్వరయ్య దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర నాయకులు.








రాష్ట్ర నాయకులు గౌరీ రెడ్డి శ్రీధర్ రెడ్డి, ఎంఏ ముఖి, డీ ప్రేమానందం.

**తెలుగు జ్యోతి న్యూస్ 24 జూన్ సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్.**

సంగారెడ్డి జిల్లా, ఉమ్మడి మెదక్ జిల్లా డిసిఎంఎస్ మాజీ చైర్మన్ మల్కా పురం శివకుమార్ వారి తండ్రి మల్కాపురం ఈశ్వరయ్య దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర నాయకులు గౌరీ రెడ్డి శ్రీధర్ రెడ్డి తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు మాజీ మెంబర్, ఎంఏ ముకీం బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు, సుప్రీం కోర్టు న్యాయవాది, డీ ప్రేమానందం రాష్ట్ర నాయకులు, జహీరాబాద్ పట్టణానికి చెందిన జిల్లా నాయకులు గుండప్ప యాదవ్, భాస్కర్ యాదవ్, రాష్ట్ర నాయకులు నరోత్తం, మరియు బి ఆర్ ఎస్ నాయకులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు, వారి స్నేహితులు బంధువులు పాల్గొని నివాళులర్పించారు.

# భరత్ సాయి గౌడ్ వివాహ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, మాజీ ఎంపీపీ యం శివశంకర్ గౌడ్

**తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జూన్ 24**



కొందరు మండల అప్పారెడ్డిగూడ గ్రామానికి చెందిన పోలేపల్లి మంజుల మారుతి గౌడ్ కుమారుడు భరత్ సాయి గౌడ్ వివాహ వేడుక వైభవంగా నిర్వహించబడింది. ఈ వివాహ కార్యక్రమానికి ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, మాజీ ఎంపీపీ ఎం. శివశంకర్ గౌడ్ హాజరై వధూవరులకు ఆశీస్సులు అందజేశారు.చేగూర్ గ్రామానికి చెందిన ఎం. శ్రీనివాస్ గౌడ్ బావ అయిన మారుతి గౌడ్ కుటుంబ సభ్యులను ఎమ్మెల్సీ ప్రత్యేకంగా కలుసుకుని శుభాకాంక్షలు తెలిపారు. నూతన దంపతులు జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చేగురు మాజీ ఉప సర్పంచ్ రేనట్ల సురేష్ గౌడ్, చేగుర్ మాజీ గీతా కార్మికుల సంఘం అధ్యక్షుడు ఎం రాజు గౌడ్ పాల్గొన్నారు.

Printer, publisher and Owned by DUVVALA SHEKAR YADAV, Published from PLOT NO, 427, H NO 6-1-4, PRASHANTH NAGAR, MIYAPUR, HYDERABAD, TELANGANA - 500049.
Printed from NALIVELI EXPRESS, MAIN ROAD, PATTIKONDA, KURNOOL, ANDHRA PRADESH - 518380. Editor: DUVVALA SHEKAR YADAV, PRGI NO TGTEL/25/A2223

# కొండాపూర్ లో విషాదం కుటుంబ సభ్యులను పరామర్శించిన సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్.







కొండాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు డి నాగయ్య వారి కుమారుడు దొబ్బల క్రాంతి కుమార్ అకాల మరణం చెందడంతో సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు .క్రాంతి దేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన సంగారెడ్డి శాసనసభ్యులు చింతా ప్రభాకర్. దుబ్బల నాగయ్య కుటుంబ సభ్యులకు రగాల సానుభూతి తెలియజేశారు. అనంతరం దుబ్బల క్రాంతి కుమార్ అంత్యక్రియలో పాల్గొన్న ఎమ్మెల్యే చింతా ప్రభాకర్. వారి ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యం ప్రసాదించాలని ప్రార్థించారు. సంగారెడ్డి ఎమ్మెల్యే తో పాటు అంత్యక్రియలో పాల్గొన్న నాయకులు డి ప్రేమానందం రాష్ట్ర నాయకులు, ఏం విటల్ మండల పార్టీ అధ్యక్షులు, పి గోవర్ధన్ రెడ్డి మండల కార్యదర్శి, పి మనోజ్ రెడ్డి మాజీ మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు, కొండాపూర్ సర్పంచ్, మరియు మాజీ సర్పంచ్ రుక్మద్దీన్, పి మల్లేశం, సత్యానందం, డి శ్యామ్ రావు మాజీ ఎంపిటిసి సభ్యులు, బి ఆర్ ఎస్ నాయకులు, మహేష్, రామచంద్రయ్య, దళిత బహుజన జిల్లా నాయకులు ఎర్రోళ్ల రత్నయ్య, గుంతపల్లి సతీష్ దళిత నాయకులు, వివిధ గ్రామాల ప్రజా ప్రతిథులు, మాజీ ప్రజాప్రతినిధులు, బి ఆర్ ఎస్ నాయకులు , ప్రవీణ్, శేఖర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. అలాగే తన గురువుగారైన రిటైర్డ్ ఉపాధ్యాయుడు సదాశివ పేట మండలం, నంది కంది గ్రామంలో రామచంద్రయ్య మరణించడంతో వారి అంత్యక్రియలో పాల్గొని ఎమ్మెల్యే నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చి తన సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మోదీ కేబినెట్‌లో భారీ మార్పులు?



**న్యూఢిల్లీ:** కేంద్ర మంత్రివర్గంలో త్వరలోనే భారీ పునర్వ్యవస్థీకరణ జరగనున్నట్లు జాతీయ రాజకీయ వర్గాల్లో జోరుగా ప్రచారం సాగుతోంది. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర కేబినెట్‌లో మార్పులు, చేర్పులపై బీజేపీ అధిష్ఠానం అంతర్గతంగా విస్తృత కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. ఇటీవల కేంద్ర సహాయ మంత్రి జార్జ్ కురియన్ రాజీనామా చేయడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. దీంతో మరికొందరు మంత్రులను కూడా రాజీనామా చేయాలని పార్టీ నాయకత్వం కోరే అవకాశముందన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి. సమాచారం మేరకు.. కేంద్ర మంత్రివర్గంలో దాదాపు 38 మంది మంత్రుల బాధ్యతల్లో మార్పులు ఉండే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. పనితీరు ఆశించిన స్థాయిలో లేని మంత్రులకు ఉద్వాసన పలుకుతూ, ఎన్నికల దృష్ట్యా కీలక రాష్ట్రాలకు చెందిన ఎంపీలకు మంత్రి పదవులు కట్టబెట్టే వ్యూహాన్ని బీజేపీ అమలు చేయవచ్చని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ ఏడాది చివర్లో పంజాబ్, యూపీ, ఉత్తరాఖండ్, హిమాచల్‌ప్రదేశ్, మణిపూర్, గోవా రాష్ట్రాల్లో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఆయా రాష్ట్రాలకు ప్రాతినిధ్యం పెంచే దిశగా నిర్ణయాలు ఉండొచ్చని తెలుస్తోంది. అలాగే మోదీ కేబినెట్‌లో చాలా కాలంగా కొనసాగుతున్న కొందరు సీనియర్ మంత్రులను తప్పించి, యువతకు, ముఖ్యంగా జెన్–జీ తరం నాయకులకు ప్రాధాన్యత ఇవ్వాలనే ఆలోచనలో పార్టీ అధిష్ఠానం ఉన్నట్లు సమాచారం. యువ ఓటర్లను ఆకర్షించే లక్ష్యంతో కొత్త తరానికి చెందిన నాయకులను మంత్రివర్గంలోకి తీసుకురావాలని భావిస్తున్నట్లు రాజకీయ వర్గాలు చెబుతున్నాయి. మంత్రి పదవుల రేసులో పలు పేర్లు వినిపిస్తున్నాయి. శ్రీకాంత్ షిండే, ఈటల రాజేందర్, డీకే అరుణ, కకోలీ ఘోష్, తదితర నేతలకు అవకాశాలు ఇవ్వనున్నట్టు ప్రచారం జరుగుతోంది. తెలంగాణ నుంచి కూడా పలు కీలక మార్పులు ఉండొచ్చని సమాచారం. ఇక ఇతర పార్టీల నుంచి బీజేపీలో చేరిన ఎంపీలకు(రాఘవ్ చద్దా, టీఎంసీ నుంచి పలువురు, మహారాష్ట్ర నుంచి కొందరు) కూడా మంత్రివర్గంలో స్థానం కల్పించే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. ముఖ్యంగా ప్రాంతీయ పార్టీల నుంచి వచ్చిన నేతలకు ప్రాధాన్యత ఇచ్చే దిశగా చర్చలు జరుగుతున్నట్లు రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి.
గతంలో మోదీ 2.0 ప్రభుత్వ హయాంలో జరిగిన మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణలో 12 మంది మంత్రులు రాజీనామా చేయగా, పలువురికి పదోన్నతులు లభించాయి. దాదాపు 30 మంది కొత్త వారికి మంత్రివర్గంలో చోటు దక్కింది. అదే తరహాలో ఈసారి కూడా భారీ మార్పులు చోటుచేసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. అయితే, కేంద్ర ప్రభుత్వం లేదా బీజేపీ అధిష్ఠానం నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. దీంతో ప్రస్తుతం జరుగుతున్న ప్రచారాలపై ఆసక్తి నెలకొంది. రాజకీయంగా కీలకమైన రాష్ట్ర ఎన్నికల ముందు జరిగే ఈ పునర్వ్యవస్థీకరణ దేశ రాజకీయాల్లో పెద్ద చర్చకు దారితీయనుంది.

# భారీగా తగ్గనున్న పెట్రోల్, డీజిల్ ధరలు




**ముంబై :** ఇరాన్–ఇజ్రాయెల్–అమెరికా యుద్ధం యావత్ ప్రపంచాన్ని ఇబ్బందుల్లోకి నెట్టేసింది. చమురు సరఫరాకు కీలకమైన హోర్ముజ్ జలసంధి మూతపడడంతో ప్రపంచ మార్కెట్లో ముడి చమురు ధరలు బ్యారెల్‌కు 100 డాలర్ల పైకి చేరి, ఇంధన, వాణిజ్య సంక్షోభం తలెత్తేలా కనిపించింది. కానీ తాజాగా అమెరికా– ఇరాన్ మధ్య జరిగిన శాంతి ఒప్పందంతో చమురు ధరలు మళ్లీ తగ్గుముఖం పట్టాయి. ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడ్ ధర బ్యారెల్‌కు సుమారు వి77.39 డాలర్లు వద్ద ట్రేడ్ అవుతుంటే.. డబ్ల్యూటీఐ క్రూడ్ ధర బ్యారెల్‌కు సుమారు వి73.57 వద్ద ట్రేడ్ అవుతోంది.అయితే ప్రస్తుతం హోర్ముజ్ జలసంధి తిరిగి తెరుచుకోవడంతో, ప్రపంచవ్యాప్తంగా చమురు నిల్వలు అవసరానికి మించి పెరిగిపోతాయని మార్కెట్లు అంచనా వేస్తున్నాయి. రాబోయే రెండేళ్లలో ప్రపంచ చమురు సరఫరా, డిమాండ్ కంటే చాలా వేగంగా పెరుగుతుందని, తద్వారా 2027 నాటికి చమురు మిగులు ఏర్పడుతుందని అంతర్జాతీయ ఇంధన సంస్థ పేర్కొంది. పశ్చిమ ఆసియాలో జరిగిన యుద్ధం కారణంగా రోజుకు 14 మిలియన్ బ్యారెల్ల (ఎజూట) చమురు ఉత్పత్తి నిలిచిపోయిందని ఎఇం అంచనా వేసింది.క్రిస్టల్ ఎనర్జీ గ్లోబల్ అడ్వైజర్ క్రిస్టాఫ్ రూహ్ల అభిప్రాయం ప్రకారం.. 2027 నాటికి ప్రపంచ సరఫరా, డిమాండ్ కంటే రోజుకు 1 మిలియన్ బ్యారెళ్ల కంటే ఎక్కువగా ఉంటుంది. దీనివల్ల ముడి చమురు ధరలు బ్యారెల్‌కు 60 డాలర్ల కంటే కిందకు పడిపోయే అవకాశం ఉంది. దీని ప్రభావంతో భారత్‌లో ఇంధన ధరలు తగ్గే అవకాశం ఉందని గేట్‌వే హౌస్‌లో ఎనర్జీ, ఇన్వెస్ట్‌మెంట్ అండ్ కనెక్టివిటీ సీనియర్ ఫెలో అమిత్ భండారీ తెలిపారు. అయితే ఈ తగ్గదల అనేది తక్షణమే ఉండకోవచ్చని.. దానికి దాదాపు 5–6 నెలల సమయం పడుతుందన్నారు.అంతేకాదు రాబోయే రోజుల్లో ప్రపంచ ఇంధన మార్కెట్లలో భారీ మార్పులు రాబోతున్నాయని నిపుణులు అంటున్నారు. 2027 నాటికి ప్రపంచ చమురు సరఫరా రోజుకు సుమారు 8 మిలియన్ బ్యారెళ్లు పెరుగుతుందని, కానీ డిమాండ్ కేవలం 2 మిలియన్ బ్యారెళ్లు మాత్రమే ఉంటుందని అంచనా వేస్తున్నారు. దీని వల్ల ప్రపంచ మార్కెట్‌లో భారీ ఎత్తున చమురు మిగులు ఏర్పడుతుందని భావిస్తున్నారు. ఇది ప్రపంచ దేశాలకు ఎంతగానో ఉపశమనాన్ని కలిగిస్తోందని.. ఇది ధరలను తగ్గించడమే కాకుండా.. పశ్చిమాసియా సంక్షోభం కారణంగా ఏర్పడి కొరతను ఫుల్‌ఫిల్ చేసుకోవడానికి సహాయపడుతుందన్నారు. అమెరికా–ఇరాన్ ఒప్పందం ఇలాగే కొనసాగితే గల్ఫ్ దేశాల నుండి చమురు ఎగుమతులు క్రమంగా పుంజుకుంటాయని ఎఇం భావిస్తోంది. శాశ్వత ఒప్పందం కుదిరి, ఇరాన్ ఎగుమతులపై ఆంక్షలు తొలగిపోతే, మరింత ముడి చమురు అంతర్జాతీయ మార్కెట్లలోకి వస్తుంది. ఇది సరఫరాను మరింత మెరుగుపరిచి, చమురు ధరలపై ఉన్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల ప్రభావాన్ని తగ్గిస్తుందని పేర్కొంది

## ఎస్ఐఆర్‌లో పేరు తీసేస్తే రేషన్ ఇవ్వరా..?

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ నుంచి పేరు తొలగించబడిన వారికి రేషన్ నిరాకరిస్తూ పశ్చిమబెంగాల్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టులో బుధవారం విచారణ జరిగింది. ఎస్ఐఆర్‌లో పేరు తీసేస్తే రేషన్ ఇవ్వరా అంటూ సుప్రీంకోర్టు ఆశ్చర్యం వ్యక్తంచేసింది. ఇది రాష్ట్ర పరిధిలోని ప్రత్యేక కారణాలతో కూడిన అంశం కాబట్టి.. ఆర్టికల్ 32 కింద నేరుగా సుప్రీంకోర్టుకు రాకుండా ముందుగా కోల్‌కతా హైకోర్టును ఆశ్రయించాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. దాంతో పిటిషనర్ తరఫు న్యాయవాది ఎస్ ప్రసన్న తన పిటిషన్‌ను ఉపసంహరించుకుని హైకోర్టుకు వెళ్లేందుకు అనుమతి కోరారు. రేషన్ నిరాకరణ వివాదంపై కోల్‌కతా హైకోర్టును ఆశ్రయించేందుకు పిటిషనర్‌కు స్వేచ్ఛనిస్తూ జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చీలతో కూడిన వెకేషన్ బెంచ్ ఆదేశాలు జారీచేసింది.

## ఖమేనీ అంత్యక్రియలకు మోదీకి ఆహ్వానం

ఇరాన్ మాజీ సుప్రీం లీడర్ అలీ ఖమేనీ అంత్యక్రియలకు హాజరుకావాలని భారత ప్రధాని మోదీని ఇరాన్ ఆహ్వానించినట్లు సమాచారం. ఈ మేరకు ఆ దేశ అధ్యక్షుడు పెజెష్కియాన్ స్వయంగా లేఖ రాసినట్లు తెలుస్తోంది. మరి దీనిపై కేంద్రం ఎలా స్పందిస్తుందనేది ఆసక్తికరంగా మారింది. భారత్ ఇప్పటివరకు ఇరాన్–అమెరికా ఉద్రిక్తతల విషయంలో శాంతి, చర్చల ద్వారానే పరిష్కారం కావాలని తన వైఖరిని కొనసాగిస్తోంది. ఖమేనీ అంత్యక్రియల కార్యక్రమాలు జులై 4న ప్రారంభం కానున్నాయి. పలు దశల్లో జరిగే నివాళి కార్యక్రమాల అనంతరం జులై 9న ఆయన స్వస్థలమైన మష్హాద్‌లో ఖననం చేయనున్నారు. తెహ్రాన్, ఖోమ్ నగరాల్లో కూడా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఫిబ్రవరిలో జరిగిన అమెరికా–ఇజ్రాయెల్ వైమానిక దాడుల్లో 86 ఏళ్ల ఖమేనీ మరణించినట్లు ఇరాన్ ప్రకటించింది. దాదాపు 36 ఏళ్ల పాటు ఆయన ఇరాన్‌కు సుప్రీం లీడర్‌గా సేవలందించారు. అంత్యక్రియలకు కోట్ల సంఖ్యలో ప్రజలు హాజరయ్యే అవకాశం ఉందని ఇరాన్ అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ కార్యక్రమానికి పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ తరఫున కూడా ప్రతినిధి బృందం హాజరుకానున్నట్లు ఇప్పటికే ప్రకటించారు. ఇరాన్ అధ్యక్షుడు తనను కూడా ఆహ్వానించారని షెహబాజ్ షరీఫ్ వెల్లడించారు.

## పాకిస్థాన్ గగనక్షేత్రంలోకి ప్రవేశించిన ఎయిర్ ఇండియా విమానం



**న్యూఢిల్లీ:** ఎయిర్ ఇండియాకు చెందిన ఏఐ–321 ఢిల్లీ– అమృత్‌సర్ విమానం.. పాకిస్థాన్ వైమానిక క్షేత్రంలోకి ప్రవేశించింది. దీంతో కొంత ఉద్రిక్త క్షణాలు నెలకొన్నాయి. అయితే పెహల్గామ్ ఉగ్రదాడి ఘటన తర్వాత రెండు దేశాల మధ్య సరైన సంబంధాలు లేని విషయం తెలిసిందే. సోమవారం రాత్రి ఎయిర్ ఇండియాకు చెందిన విమానం కొన్ని సెకన్ల పాటు పాక్ గగనతలంలోకి ప్రవేశించినట్లు తెలిసింది. ఈ ఘటనపై దర్యాప్తు చేపడుతున్నట్లు ఎయిర్ ఇండియా చెప్పింది. పాక్ వైమానిక క్షేత్రంలోకి ప్రవేశించిన విషయాన్ని పైలట్ గుర్తించాడని, పాకిస్థాన్ ఎయిర్ ట్రాఫిక్ అథారిటీ నుంచి పైలట్‌కు వార్నింగ్ మెసేజ్‌లు వచ్చినట్లు తెలిసింది. సోమవారం రాత్రి 9.18 నిమిషాలకు ఢిల్లీ నుంచి ఆ విమానం టేకాఫ్ తీసుకున్నది. అయితే అమృత్‌సర్‌లో 10.30 నిమిషాలకు ఆ విమానం ల్యాండ్ కావాలి. కానీ అనుకోకుండా ఆ విమానం పాక్ ఎయిర్‌స్పేస్‌లోకి ఎంటరైంది. ఆ సమయంలో విమానంలో సాంకేతిక సమస్య తలెత్తినట్లు శ్రీ గురు రామ్ దాస్ జీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు మేనేజింగ్ అధికారి తెలిపారు. స్థానిక ఎయిర్ పోర్టు కంట్రోల్ రూమ్ ఆదేశాలతో ఆ విమానం ఢిల్లీకి తిరిగి వచ్చేసింది. మళ్లీ రెండు గంటల వ్యవధి తర్వాత టేకాఫ్ తీసుకుని ఆ రోజు రాత్రి 2.20 నిమిషాలకు అమృత్‌సర్ చేరుకున్నది. పాకిస్థాన్ ఎయిర్‌స్పేస్‌లో కనీసం రెండు కిలోమీటర్ల దూరం కూడా ఆ విమానం వెళ్లలేదని ఎయిర్‌పోర్టు డైరెక్టర్ భూపేందర్ సింగ్ తెలిపారు.

## మేయర్‌కు ఊహించని అనుభవం.. మ్యాన్‌హోల్‌లో పడ్డ కార్మికుడు



ముంబై మేయర్ రీతూ తావ్డేకు ఊహించని అనుభవం ఎదురైంది. ముంబైవ్యాప్తంగా భారీ వర్షాలు కురవడంతో క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలించడానికి ఆమె నగర వీధులలో పర్యటించారు. అయితే అనూహ్యంగా ఆమె కళ్లెదుటే ఓ వ్యక్తి మ్యాన్‌హోల్‌లో పడిపోయారు. వెంటనే అక్కడ ఉన్న సిబ్బంది ఆయనను రక్షించారు. ఇది చూసిన మేయర్ తీవ్ర అసహనంతో ఆగ్రహం చెందారు. నిన్న(మంగళవారం) ముంబైలో విపరీతంగా వర్షం కురిసింది. రాత్రంతా కురిసిన కుండపోత వర్షాల వల్ల నగరంలో రోడ్లు జలమయమవడమే కాకుండా, ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. కొన్ని చోట్ల గోడలు కూలిపోవడం వంటి నష్టాలు కూడా జరిగాయి. దీంతో పరిస్థితులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించడానికి మేయర్ నగరంలో పర్యటించారు. బుధవారం ఉదయాన్నే దాదర్, హింద్‌మాతా, గాంధీ మార్కెట్ వంటి ప్రభావిత ప్రాంతాలకి వెళ్లారు. ఈ తనిఖీల సమయంలో ఒక పారిశుధ్య కార్మికుడు అక్కడే డ్రైనేజ్ తెరిచి ఉండడంతో అందులో పడిపోయాడు. అయితే ఈ సమయంలో అక్కడే ఉన్న మేయర్ ఈ ఘటనపై స్పందించారు. సంబంధిత అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి పొరపాట్లు పునరావృతమైతే కఠిన చర్యలు ఉంటాయని, సస్పెండ్ చేస్తామని హెచ్చరించారు. అయితే ఈ ఘటన అనంతరం మేయర్ మీడియాతో మాట్లాడారు. భారీవర్షాల కారణంగా పేరుకపోయిన వ్యర్థాలను తొలగించడం కోసమే ఆ మ్యాన్‌హోల్ పారిశుద్ధ్య కార్మికులు పక్కకు జరిపారని వివరించారు. ఆ సమయంలో అక్కడ అక్కడ ఏర్పాటు చేసిన ‘అలర్ట్’ (హెచ్చరిక) బోర్డులను, బారికేడ్లను ప్రజల గమనించాలని సూచించారు. అయితే ముంబై వర్షాలపై ప్రతిపక్ష శివసేన ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించింది. ఎక్స్ (ట్విట్టర్) వేదికగా స్పందించిన ఆదిత్య థాకరే, బీజేపీ నేతృత్వంలోని ప్రభుత్వం బీఎంసీ నిధులను పూర్తిగా ఖాళీ చేసిందని ఆరోపించారు. గతంలో థాకరే నేతృత్వంలోని మహా వికాస్ అఘాడీ ప్రభుత్వం సూచించినట్లుగా రెయిన్ వాటర్ ట్యాంకులను నిర్మించడంలో ప్రస్తుత ప్రభుత్వం విఫలమైందన్నారు. అయితే ఈ వ్యాఖ్యలకు మేయర్ కౌంటరిచ్చారు. “ఇంట్లో కూర్చుంటే పనులు కావు, క్షేత్రస్థాయిలోకి రావాలి” అంటూ ఎద్దేవా చేశారు. కోవిడ్ సమయంలో ఆధిత్య థాకరే ఇంట్లోనే కూర్చుని పాలన సాగించారని ఆరోపించిన మేయర్, ప్రతిపక్షాలు ముందుగా రోడ్లపైకి వచ్చి చూడాలని హితవు పలికారు.

తెలుగు జ్యోతి
అనుక్షణం జనం కోసం జాతీయ దినపత్రిక


# రౌడీషీట్ లేకుంటే నేనూ లీడరే

-మొదటిపేజీ తరువాయి

మూడు మున్సిపల్ కార్పొరేషన్లలో బల్దియా ఎన్నికలనే ప్రచారంతో సీటు తెచ్చుకొని కార్పొరేటర్‌గా గెలవాలని ఎంతో మంది ఆశగా చూస్తున్నారు. పాత కేసులు, హిస్టరీ షీట్లు, సస్పెక్ట్ షీట్లు, రౌడీ షీటర్‌గా పోలీస్ స్టేషన్‌లో నమోదైన కొందరు ఆ పేరును తొలగించుకునేందుకు నానాతంటాలు పడాల్సి వస్తోంది. పోలీసు అధికారులు, రాజకీయ నేతలను సంప్రదించి తమపై ఉన్న షీట్ ఎలాగైనా తొలగించేలా చూడాలని బేరసారాలు ఆడుతున్నట్లు పెద్ద ఎత్తున చర్చ సాగుతోంది. మరికొందరు రౌడీషీట్ తొలగించుకునేందుకు ఏకంగా కోర్టులనే ఆశ్రయిస్తున్నారు.

ఇదిగో ఇలా : రాజేంద్రనగర్ పరిధిలో రియల్ ఎస్టేట్ వ్యాపారిగా ఓ వ్యక్తికి గుర్తింపు ఉంది. కుల, మత బేధాల్లేకుండా తనవద్దకు వచ్చిన వారికి ఫండ్స్ ఇస్తుంటాడు. ఎప్పటినుంచో ప్రజాప్రతినిధిగా గెలవాలని అతనికి ఎప్పటినుంచో కోరిక. కానీ ఆయనపై పోలీసు కేసులున్నాయి. గతంలో జరిగిన పలు గొడవల్లో నేరుగా ప్రమేయం ఉండటంతో పండగలు, ఉత్సవాల సమయంలో పోలీసులు అతడిని బైండోవర్ చేస్తుంటారు. తనపై ఉన్న హిస్టరీ షీట్ తొలగించాలని ఇటీవల ఓ రాజకీయ నాయకుడిని ప్రాధేయపడుతున్నాడు.

పాతబస్తీ పరిధిలో ఒక నాయకుడు నెల రోజుల నుంచి 20 మందిని వెంటేసుకుని తిరుగుతూ పోషిస్తున్నాడు. వారికి భోజనం, వాహనాలకు పెట్రోల్, డీజీల్ వంటివన్నీ సమకూరుస్తూ ఖర్చులు భరిస్తున్నాడు. అక్రమంగా డబ్బు వసూలు చేసి, సేవా కార్యక్రమాల ముసుగులో మోసాలకు పాల్పడిన ఘరానా మాయగాడు రెండు పార్టీలు తనకే కార్పొరేటర్‌గా పోటీ చేసే అవకాశం కల్పిస్తాయని లోకల్‌గా ప్రచారం చేసుకుంటున్నాడు.

సికింద్రాబాద్ పరిధిలో ఒక వ్యాపారి తనపై ఉన్న పాత కేసు నుంచి బయట పడేయాలంటూ ఓ పోలీసు ఉన్నతాధికారిని ఆశ్రయించాడు.

గోల్కొండ జోన్‌పరిధిలో ఓ చోటా నేత ఓటర్లను ఆకట్టుకునేందుకు 30 నుంచి 40 మందిని వెంటేసుకొని తిరుగుతున్నాడు. వీరి కోసం ఇంటి వద్ద ప్రత్యేకంగా కిచెన్ సైతం ఏర్పాటు చేశాడు. భోజనాలు వంటివన్నీ పెడుతున్నాడు.




అప్పుడే బలాబలాల ప్రదర్శన : ఈ ఏడాది అక్టోబరు, నవంబరు నెలల్లో జీహెచ్‌ఎంసీ ఎన్నికలు జరగొచ్చనే ప్రచారం పెద్ద ఎత్తున జరుగుతోంది. దీంతో భాగ్యనగరంలోని పలువురు ఆశావహులు అప్రమత్తమయ్యారు. ముందుగానే తమ బలాబలాలు చాటుకునేందుకు స్థానికంగా యూత్?ను దగ్గరకు చేరదీస్తున్నారు. పుట్టినరోజు, పెళ్లిరోజు కార్యక్రమాలకు పిలుపు లేకున్నా, అతిథులుగా వెళ్తున్నారని ఓ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ తెలిపారు. కొత్తగా సోషల్? మీడియాలో ఖాతాలు తెరచి స్థానిక సమస్యలను విపరీతంగా పోస్ట్ చేస్తున్నారు. ప్రధాన రాజకీయ పార్టీల దృష్టిలో పడితే టికెట్ వస్తుందని, స్థానికులను ప్రసన్నం చేసుకుంటే కార్పొరేటర్?గా సునాయసకంగా గెలుస్తామనే ధీమాతో కొందరు చేస్తున్న ఆర్భాటం చర్చనీయాంశంగా మారింది. జీహెచ్?ఎంసీ ఎన్నికలను అక్టోబరు, నవంబరు నెలలో నిర్వహించాలని సీఎం రేవంత్ రెడ్డి భావిస్తున్నట్లు సమాచారం. అందుకోసమే ఇటీవల నగరానికి నలువైపులా మెరుపు వేగంతో శంకుస్థాపనలు అభివృద్ధి పనులు చేశారనే చర్చ నడుస్తోంది.

**అక్టోబర్‌లో ముగియనున్న ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ**

సర్ పేరుతో జరగనున్న ఓటరు సవరణ కార్యక్రమం అక్టోబరు రెండో వారంతో ముగియనుంది. దీంతో ఆ ఓటరు జాబితా ఆధారంగా అదే నెలలో కొత్తగా ఏర్పడిన డివిజన్లకు పోలింగ్ సెంటర్లను నిర్ణయిస్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన బీసీ కులగణన సర్వే రిపోర్టుల ఆధారంగా డివిజన్ల రిజర్వేషన్లు ఖరారు చేస్తారు. ఆ రెండు ప్రక్రియలు పూర్తవగానే నవంబరులో ఎన్నికల ప్రకటన జారీ అవుతుందని ఉన్నతాధికారులు అంచనా వేస్తున్నారు.

# సామాన్య ప్రజలపై పిడుగు

-మొదటిపేజీ తరువాయి

ముఖ్యంగా జేఎస్‌ఆర్, ఆర్‌ఎన్‌ఆర్, హెచ్‌ఎంటీ, బీపీటీ వంటి సన్నాల రకాలపై ఈ ప్రభావం ఎక్కువగా కనిపిస్తోంది.

పలు రాష్ట్రాల్లో వరి ఉత్పత్తి తగ్గడం, తెలంగాణలో ప్రభుత్వం సన్నాలకు బోనస్ ఇచ్చి కొనుగోలు చేయడం వంటి కారణాలతో మార్కెట్లోకి వచ్చే ధాన్యం తగ్గిపోయింది. ఇవే ధరలు పెరగడానికి ప్రధాన కారణాలని నిపుణులు చెబుతున్నారు. ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో కొందరు మిల్లర్లు సన్నబియ్యాన్ని అక్రమంగా నిల్వ చేస్తూ కృత్రిమ కొరత సృష్టిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. దీంతో బియ్యం ధరలకు రెక్కలొచ్చి క్వింటాకు ఏకంగా రూ.800 నుంచి రూ.1000 వరకు ఎగబాకాయి. గతంలో కిలో రూ.46 నుంచి రూ.55 ఉంటే ఇప్పుడు బాయిల్డ్?, రారైస్, తక్కువ రకం, ప్రీమియం క్వాలిటీని బట్టి రూ.55 నుంచి రూ.63కు పెరిగాయి.

**వివిధ రాష్ట్రాల్లో తగ్గిన సాగు**

మహారాష్ట్ర, పశ్చిమబెంగాల్, ఉత్తర్‌ప్రదేశ్, కర్ణాటక లాంటి పలు రాష్ట్రాల్లో గతంలో కంటే సన్నాల సాగు తగ్గినట్లు మిల్లర్లు, బియ్యం వ్యాపారులు చెబుతున్నారు. భారీ డిమాండ్ ఉండే జేఎస్‌ఆర్ రకం మహారాష్ట్రలో అత్యధికంగా పండిస్తున్నారు. ఈసారి అక్కడ దిగుబడి తగ్గడం కూడా ధరల పెరుగుదలకు కారణమని రా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షుడు పాడి గణపతిరెడ్డి వెల్లడించారు. తుంగభద్ర జలాశయానికి మరమ్మతుల కారణంగా కర్ణాటక ప్రభుత్వం యాసంగిలో క్రాప్? హాలిడే ప్రకటించింది. ఫలితంగా రాయచూరు, బళ్లారి, కొప్పళ తదితర జిల్లాల్లో వరిసాగు నీటి వసతి లేని కారణంగా నిలిచిపోయింది. అక్కడి వ్యాపారులు నారాయణపేట, గద్వాల, నిజామాబాద్, బాన్సువాడ, బోధన్ ప్రాంతాల నుంచి పెద్ద మొత్తంలో సన్నధాన్యం కొనుగోలు చేశారు. బెంగళూరు సహా కర్ణాటకలోని వివిధ మార్కెట్లకు తరలించడంతో రాష్ట్రంలో సన్నబియ్యం కొరత ఏర్పడుతోందని వ్యాపారులు చెబుతున్నారు.

**ప్రభుత్వం వద్ద 10 లక్షల టన్నుల నిల్వలు**

గతంలో దొడ్డు బియ్యం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు, సన్నాలు ప్రైవేటు మార్కెట్లోకి వెళ్లేవి. ప్రభుత్వం సన్నధాన్యానికి క్వింటాకు రూ.500 బోనస్ ఇస్తుండటంతో ఖరీఫ్‌లో ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకే భారీ స్థాయిలో వెళ్లింది. దీంతో ప్రభుత్వం వద్ద అవసరానికి మించి సుమారు 10 లక్షల టన్నుల నిల్వలు ఉన్నట్లు తెలుస్తోంది. ఐదారు నెలలుగా ఈ ధాన్యం మార్కెట్లోకి రాకపోవడం కూడా ప్రస్తుత కొరతకు ఓ కారణంగా తెలుస్తోంది.

**ఇతర రాష్ట్రాలు, విదేశాలకు తెలంగాణ సన్నబియ్యం**

తెలంగాణ ప్రభుత్వం సన్నబియ్యానికి బోనస్ ఇవ్వడం, రైతులు ఆ అవకాశాన్ని వినియోగించుకున్నారు. మిగతా రాష్ట్రాలు కూడా ఇదే తరహాలో బోనస్ ప్రకటిస్తే రైతులకు ఎంతో మేలు జరుగుతుంది. సన్నాల దిగుబడులు పెరిగి ధరలు కూడా దిగివస్తాయి. అదేవిధంగా తెలంగాణలో 5 లక్షల టన్నుల సన్న ధాన్యం వేలం పూర్తయ్యి ఈ నిల్వలు త్వరగా మార్కెట్లోకి వస్తే ధరలు వీలైనంత తగ్గే అవకాశం ఉందని దక్షిణాది రాష్ట్రాల బియ్యం ఎగుమతిదారుల అసోసియేషన్ ప్రతినిధి బీవీ కృష్ణారావు చెప్పారు. ఇదిలా ఉండగా సుమారు వెయ్యి మంది మిల్లర్లు రైతుల నుంచి నేరుగా ధాన్యం కొనుగోలు చేసి, ఇతర రాష్ట్రాలు, విదేశాలకు విక్రయిస్తున్నారని తెలిసింది.

# కాక్రోచ్ పార్టీకి కోట్ల నిధులెలా వస్తున్నాయి

**హైదరాబాద్ :** పగలేమో నిరసనలు చేస్తున్నారు. రాత్రి ఏమో విలాసవంతమైన జీవితాన్ని గడుపుతున్నారు. ప్రతి ప్రాంతంలోనూ నిరసన చేపట్టే ముందు హంగామా చేస్తున్నారు. ఇండిపెండెంట్ ఉద్యమాలు అని చెబుతూనే.. లగ్జరీ లెవెల్ లో నిరసనలు చేపడుతున్నారు. వాస్తవానికి ఇదంతా ఎలా జరుగుతోంది.. ఈ ఖర్చు మొత్తం ఎవరి భరిస్తున్నారు.. అభిజిత్ ఒక పిలుపు ఇవ్వగానే ఒక వర్గానికి సంబంధించిన మేధావులు ఎందుకు వస్తున్నారు.. వారంతా ఏం చేస్తున్నారు.. దీనిని ఎవరు నడిపిస్తున్నారు.. ఇప్పుడు ఇవే ప్రశ్నలు కొంతమంది పాత్రికేయులకు కలిగాయి. వారు ఇన్వెస్టిగేషన్ జర్నలిజం చేస్తే దారుణమైన నిజాలు వెలుగు చూశాయి. అప్పట్లో రైతు చట్టాలను కేంద్రం తీసుకొచ్చినప్పుడు టూల్ కిట్ ఉద్యమం జరిగింది. ఈ ఉద్యమానికి మనదేశంలో చాలామంది సపోర్ట్ చేశారు. అందులో కమ్యూనిస్టు పార్టీలకు చెందినవారు ఎక్కువగా ఉన్నారు. రైతు చట్టాలకు వ్యతిరేకంగా జరుగుతున్న ఉద్యమంలో ఆకస్మాత్తుగా ఖలిస్తాన్ నినాదం పుట్టింది. ఆ తర్వాత ఢిల్లీలో ఎర్రకోట మీద జాతీయ జెండాకు బదులుగా వేర్పాటు వాదులు తమ జెండాను ఎగరవేశారు. దీంతో వారి ఎజెండా క్లియర్గా కనిపించింది. ఇప్పుడు కాక్రోచ్ జనతా పార్టీ విషయంలో కూడా కొంతమంది పాత్రికేయులు లోతుగా దర్యాప్తు చేస్తే అసలు విషయాలు వెలుగు చూస్తున్నాయి. ఇదంతా కూడా కార్పొరేట్ టూల్ కిట్ మాదిరిగానే ఉంది.. ముఖ్యంగా కాక్రోచ్ జనతా పార్టీ వెబ్సైట్.. ఇతర సోషల్ మీడియా ఖాతాలు పనిచేయడం లేదు. ఆయనప్పటికీ వాటి సంబంధించిన డిజిటల్ వ్యవహారాలలో ఫుట్ ప్రింట్లు ఎప్పటికప్పుడు క్లియర్ చేసి కనిపిస్తున్నాయి.. పైగా నిరసనలు చేపడుతున్నప్పుడు దేశవ్యాప్తంగా నీట్ పరీక్షకు దరఖాస్తు చేసిన వారందరికీ సందేశాలు వెళుతున్నాయి. కాక్రోచ్ జనతా పార్టీ చేపడుతున్న నిరసనలో పాల్గొనాలని పిలుపులు వెళ్తున్నాయి. లక్షల మంది




విద్యార్థులకు అలా సందేశాలు వెళ్లడం వెనక ఎగ్జామ్ జీట్ అప్స్ వాడుతున్నట్టు తెలుస్తోంది. డేటా హార్వెస్టింగ్ కూడా చేపడుతున్నట్టు సమాచారం. ఇదంతా అంతా సులువైన వ్యవహారం కాదు. దీని వెనక పెద్దపెద్ద కార్పొరేట్ కంపెనీలు.. పేరుపొందిన హ్యాకర్లు పనిచేస్తూ ఉంటారు. బొద్దింకల ఉద్యమానికి వీరంతా ఎందుకు సపోర్ట్ చేస్తున్నట్టు.. ఎన్ని కోట్ల ఖర్చు ఎందుకు పెడుతున్నట్టు.. అదే ఆందోళన కలిగిస్తోంది. పైగా కాక్రోచ్ జనతా పార్టీకి అనుబంధంగా ఉన్న కొన్ని వెబ్సైట్లో సోలానా బిట్ కాయిన్ గేట్ వే లు కనిపిస్తున్నాయి. ఇవి మనీలాండరింగ్ వ్యవహారాలలో కీలకంగా ఉంటాయి. ఎందుకంటే వీటి ద్వారా సులభంగా నల్లధనాన్ని తెల్లగా మార్చవచ్చు. మనదేశంలో ప్రభుత్వ బ్యాంకుల సర్వర్లు ఒప్పుకోనప్పటికీ.. ఎప్పటికప్పుడు హ్యాకర్లు డొమైన్ లు మార్చుతున్నారు. ఇలా వందల కోట్ల డబ్బు ఖర్చు పెట్టడం.. తెర వెనుక కార్పొరేట్ వ్యక్తులు ఉండడం.. ఈ ఉద్యమంలో కొంతమందిని భాగస్వాములు చేయడం చూస్తుంటే దేశాన్ని అస్థిరపరిచే కుట్ర పన్నినట్టు తెలుస్తోంది..నీట్ పరీక్ష నిర్వహణ దారుణంగా ఉన్న విషయం తెలిసిందే. ఇందులో చాలామంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్న విషయం కూడా తెలిసిందే. ఈ వ్యవహారంలో దోషులను వదిలిపెట్టకూడదు. వారిపై చర్యలు తీసుకోవాల్సిందే. కానీ, నీట్ లో లోపాలను సాకుగా చూపించి కొంతమంది కృత్రిమ ఉద్యమాలు సృష్టించి.. దేశంలో అస్థిరత సృష్టించే పనులు చేపడితే మాత్రం ఎట్టి పరిస్థితుల్లో వదలకూడదు. ఎందుకంటే ఈ దేశం అందరిది. ఈ దేశంలో ఏవైనా దారుణాలు జరిగితే బాధపడేది కూడా అందరే.

## ఇంత అలసత్వమా?

-మొదటిపేజీ తరువాయి

నిర్వహించిన టీపీసీసీ జూమ్ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లతో ఎస్‌ఐఆర్ ప్రక్రియపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్‌ఐఆర్ సాధారణ అంశం కాదని, పేద ప్రజల హక్కులతో ముడిపడి ఉన్న కీలక ప్రక్రియ అని పేర్కొన్నారు. ఈ క్రమంలో కొందరి తీరుపై అసహనం వ్యక్తం చేసిన ఆయన.. పని చేయని వారి పేర్లు చెప్పే పరిస్థితి తెచ్చుకోవద్దని, అవసరమైతే వారి స్థానంలో కొత్త ఇన్‌ఛార్జ్‌లను నియమిస్తామని హెచ్చరించే దాకా వెళ్లారు. కొంతమంది నాయకులు ఎస్‌ఐఆర్ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పీసీసీ మీటింగ్‌లో సీఎం రేవంత్‌రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లాల వారీగా అవగాహన కార్యక్రమాలపై తన వద్ద పూర్తి నివేదిక ఉందని, ఎవరు పని చేస్తున్నారు.. ఎవరు చేయడం లేదన్న విషయం తనకు తెలుసని చెప్పారు. పార్టీకి నష్టం జరుగుతుంటే చూస్తూ ఊరుకోబోమని స్పష్టం చేశారు. ఎస్‌ఐఆర్‌పై కాంగ్రెస్ తరఫున మరిన్ని అవగాహన సదస్సులు నిర్వహించాలని ఆయన సూచించారు. ముఖ్యంగా ఇన్‌ఛార్జ్ మంత్రులు మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆదేశించారు. గ్రామ స్థాయిలో సర్పంచ్‌లను కూడా భాగస్వామ్యం చేసి ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. ఎస్‌ఐఆర్ ప్రక్రియలో పొరపాట్లు జరిగితే పేదల ఓటు హక్కు దెబ్బతినే ప్రమాదం ఉందని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఓటు తొలగిపోతే భవిష్యత్తులో ఆధార్, రేషన్ కార్డులు వంటి సంక్షేమ ప్రయోజనాలపైనా ప్రభావం పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అలాంటి అన్యాయం జరగకుండా పార్టీ నాయకులు అప్రమత్తంగా ఉండాలని కోరారు.

పార్టీ ఆదేశాలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేసిన సీఎం రేవంత్.. ఈ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిని క్షమించబోమని హెచ్చరించారు. మరో పది రోజుల సమయం ఇస్తున్నామని, ఈ వ్యవధిలో పనితీరులో స్పష్టమైన మార్పు కనిపించాలని అన్నారు. లేకపోతే చర్యలు తప్పవని సంకేతాలు ఇచ్చారు.

## రైతుల చెంతకే విత్తనాలు

-మొదటిపేజీ తరువాయి

అందుకు అనుగుణంగా అగ్రికల్చర్ ఉన్నతాధికారులు విత్తన కంపెనీల ప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించి నిల్వల సమాచారాన్ని సేకరించారు. ఆయా విత్తనాల పంపిణీకి సంబంధించి ఆదేశాలను జారీచేశారు. తొలి విడతగా తెలంగాణ వ్యాప్తంగా అన్ని రైతు వేదికల వద్ద సీడ్స్‌ను అందుబాటులో ఉంచినట్లుగా అధికారులు పేర్కొన్నారు. వారం రోజుల పాటు రైతులకు పంపిణీ చేస్తామని వివరించారు. ఆ తర్వాత దుకాణాలతో పాటు కోపరేటివ్ సొసైటీలు, రైతు ఉత్పత్తిదారుల సంఘాలు, ఆగ్రో సెంటర్లలో విక్రయిస్తామని అని వ్యవసాయ శాఖ అధికారులు వెల్లడించారు.

**జిల్లా కలెక్టర్ల ఆమోదంతో**

జిల్లా కలెక్టర్ ఆమోదంతో వ్యవసాయ అధికారి రైతు వేదికలతో సహా విత్తన విక్రయ కేంద్రాలను ఎంపిక చేస్తారు. ఆయా సెంటర్లలో మాత్రమే విత్తనాలను ముందుగా నిల్వ చేస్తారు. రోజువారీ ప్రాతిపదికన ఆయా విత్తన విక్రయ కేంద్రాల వద్ద లభ్యమయ్యే సీడ్స్? వివరాలను ప్రజలకు తెలిసే విధంగా బోర్డుపై ప్రదర్శిస్తారు. మంగళవారం నుంచి జరుగుతున్న రైతు మేళాల్లో 1,24,649 క్వింటాళ్ల మేర వరి, 6,913 క్వింటాళ్ల పప్పు జాతి విత్తనాలు, 11,815 క్వింటాళ్ల నూనెగింజల విత్తనాలు, 1,339 క్వింటాళ్ల కూరగాయల విత్తనాలు ఆయా కేంద్రాల్లో అందుబాటులో ఉండేవిధంగా చర్యలు చేపట్టారు.

**విత్తనాల లభ్యత ఇలా**

సర్కారు నిర్దేశించిన 38.19 లక్షల ఎకరాల వరి సాగుకు 9.55 లక్షల క్వింటాళ్ల మేర విత్తనాలు అవసరమని ప్రాథమికంగా గుర్తించగా రాష్ట్రంలో ప్రస్తుతం 15.64 లక్షల క్వింటాళ్లు మేర అందుబాటులో ఉన్నాయి. ఇందులో ప్రైవేటు కంపెనీల వద్ద 15.21 లక్షల క్వింటాళ్లు ఉండగా, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ వద్ద 38,000 క్వింటాళ్లు, జాతీయ విత్తనాభివృద్ధి వద్ద 5 వేల క్వింటాళ్లు నిల్వ ఉన్నాయని అధికారులు తెలిపారు. ఇవిగాక వరి సాధారణ రకాలకు విత్తనాలు తగినంత ఉన్నాయని వ్యవసాయశాఖ సంబంధిత వర్గాలు వెల్లడించాయి.

**ఇతర పంట రకాల విత్తనాల అందుబాటు ఇలా :**

రాష్ట్రంలో 52 లక్షల ఎకరాల్లో పత్తి పంట సాగుకు 1.4 కోట్ల ప్యాకెట్ల విత్తనాలు అవసరం ఉండగా 3.60 కోట్ల సీడ్? ప్యాకెట్లు అందుబాటులో ఉన్నట్లు అధికారిక వర్గాలు తెలిపాయి.

6.9 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న 29.6 లక్షల క్వింటాళ్లున్నాయి

ఐదు లక్షల ఎకరాల్లో కంది పంట సాగుకు 15 వేల క్వింటాళ్లకు గాను 26 వేల క్వింటాళ్ల విత్తనాలు అందుబాటులో ఉన్నాయి

15 వేల ఎకరాల్లో పెసర పంట సాగుకు 2,880 క్వింటాళ్లు అవసరం కాగా 3,110 క్వింటాళ్ల విత్తనాలు ఉన్నాయి.

50,000 ఎకరాల్లో వేరుసెనగ సాగుకు 19,285 క్వింటాళ్లకుగాను 25,052 క్వింటాళు ల్నాయి

పైన వివరించినవి మాత్రమే కాకుండా సోయాబీన్, ఇతర నూనెగింజలు, తృణధాన్యాలు, కూరగాయల లాంటి పంటలకు విత్తనాలు మరో 52 వేల క్వింటాళ్లు అందుబాటులో ఉన్నాయి.

## కొత్త సీఎస్‌గా సంజయ్!



**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర తదుపరి ప్రధాన కార్యదర్శిగా సంజయ్‌జాజు ఖరారయ్యే అవకాశం ఉంది. ప్రస్తుతం కేంద్ర సర్వీసులో ఆయన ఈశాన్య ప్రాంత అభివృద్ధి కార్యదర్శిగా పని చేస్తున్నారు. సంజయ్ జాజును తిరిగి తెలంగాణ రాష్ట్రానికి పంపుతూ కేంద్ర ప్రభుత్వం మంగళవారం (జూన్ 23న) కీలక నిర్ణయం తీసుకొంది. ప్రస్తుత తెలంగాణ సీఎస్ రామకృష్ణారావు ఈ నెలాఖరుకు పదవీ విరమణ చేయనున్నారని తెలిసిందే. ఈ క్రమంలో కొత్త ప్రధాన కార్యదర్శి రేసులో జయేశ్ రంజన్‌తో పాటు సంజయ్‌జాజ పేర్లను పరిశీలించిన సీఎం రేవంత్ రెడ్డి.. చివరకు జాజు వైపే మొగ్గ చూపినట్లు సమాచారం. సీఎం రేవంత్ కోరిక మేరకు ఆయనను తెలంగాణకు బదిలీ చేసినట్లుగా వినిపిస్తోంది. సంజయ్ జాజు 1992 బ్యాచ్‌కు చెందిన సీనియర్ ఐఏఎస్ అధికారి. గతంలో ఆయన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్‌గా, విజయవాడ సబ్‌కలెక్టర్‌గా సేవలందించారు. అంతే కాకుండా హైదరాబాద్ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్‌గా, కమిషనర్‌గా, పౌరసరఫరాల సంస్థ కమిషనర్‌గా పలు కీలక బాధ్యతలను నిర్వహించడంతో సీఎం రేవంత్ రెడ్డి.. జాజు వైపు మొగ్గ చూపినట్లు తెలుస్తోంది. సంజయ్ జాజు 2014 నుంచి కేంద్ర సర్వీసులో కొనసాగుతున్నారు. సీఎస్ రామకృష్ణారావు రిటర్మెంట్ దగ్గర పడుతుండటంతో ఆ స్థానంలో కొత్త సీఎస్‌గా సంజయ్ జాజును నియమించాలని తెలంగాణ ప్రభుత్వం భావిస్తోంది. త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకుని అధికారిక ఉత్తర్వులు జారీ చేయనుందని సమాచారం. సీఎస్‌గా సంజయ్ జాజు బాధ్యతలు చేపడితే 2029 ఫిబ్రవరి వరకు సర్వీసులో కొనసాగనున్నారు. ఆగస్టు 2025లో పదవీ విరమణ చేసిన కె. రామకృష్ణారావుకు కేంద్ర ప్రభుత్వం మొదట 7 నెలల పొడిగింపును మంజూరు చేసింది. ఆ తర్వాత మరో 3 నెలల పాటు పొడిగించింది. దాంతో ఆయన పదవీ కాలం జూన్ 30తో ముగియనుంది. కుడ్లిగి రామకృష్ణారావు 1991 క్యాడర్‌కు చెందిన ఐఏఎస్ అధికారి కాగా, ఆయనను 2025 ఏప్రిల్ 27న తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. ఏప్రిల్ 30న బాధ్యతలు చేపట్టిన ఆయన సీఎస్‌గా కొనసాగుతున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఆర్థిక కార్యదర్శిగా, ప్రిన్సిపల్ సెక్రటరీగా, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా పలు హోదాల్లో పని చేసిన ఆయన పలు బడ్జెట్‌ల రూపకల్పనలో కీలకపాత్ర పోషించారు.

## బిజినెస్

# 300 నగరాలకు 'అమెజాన్ నౌ' విస్తరణ




**న్యూఢిల్లీ:** దేశవ్యాప్తంగా 300 నగరాలకు తన క్విక్ కామర్స్ సర్వీస్ 'అమెజాన్ నౌ'ను విస్తరించనున్నట్లు అమెజాన్ ప్రకటించింది. ఈ విస్తరణతో భారతదేశంలోనే అతిపెద్ద 'నిమిషాల్లో డెలివరీ' నెట్‌వర్క్‌ను నిర్మించాలన్న లక్ష్యంతో సంస్థ ముందుకు సాగుతోంది. ప్రారంభించినప్పటి నుంచి ప్రతి త్రైమాసికంలో అమెజాన్ నౌ ఆర్డర్లు రెట్టింపు అవుతున్నాయని, దీంతో ఇది అమెజాన్ ఇండియా చరిత్రలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఈ-కామర్స్ వ్యాపార విభాగంగా నిలిచిందని కంపెనీ తెలిపింది. ప్రస్తుతం బెంగళూరు, ఢిల్లీ-ఎన్‌సీఆర్, ముంబై, పుణె, హైదరాబాద్, అమృత్‌సర్, కొచ్చి తదితర 15కు పైగా మెట్రో, నాన్-మెట్రో నగరాల్లో అమెజాన్ నౌ సేవలు అందుబాటులో ఉన్నాయి. ఇప్పటికే 5 కోట్లకు పైగా వినియోగదారులకు ఈ సేవ చేరువైంది. కిరాణా వస్తువులు, పండ్లు, కూరగాయలు, ఫ్రోజెన్ ఫుడ్, వ్యక్తిగత సంరక్షణ ఉత్పత్తులు, ఫ్యాషన్, బ్యూటీ ఉత్పత్తులు, చిన్న గృహోపకరణాలు, కిచెన్ వస్తువులు తదితర వేలాది ఉత్పత్తులను నిమిషాల్లోనే వినియోగదారులకు అందిస్తోంది. భారత్ పర్యటనకు వచ్చిన కంపెనీ సీఈఓ ఆండీ జెస్సీ ముంబైలోని అమెజాన్ మైక్రో ఫుల్‌ఫిల్‌మెంట్ సెంటర్‌ను సందర్శించారు. దేశవ్యాప్తంగా వినియోగదారుల అవసరాలను మరింత వేగంగా తీర్చేందుకు మైక్రో ఫుల్‌ఫిల్‌మెంట్ సెంటర్లు, అర్బన్ ఫుల్‌ఫిల్‌మెంట్ సెంటర్ల నెట్‌వర్క్‌ను విస్తరించాలని అమెజాన్ యోచిస్తోంది. ప్రస్తుతం లక్షల సంఖ్యలో ఉత్పత్తులను అదే రోజు లేదా మరుసటి రోజు డెలివరీ చేయగల సామర్థ్యాన్ని సంస్థ కలిగి ఉందని వెల్లడించింది. ఇదే సందర్భంగా డెలివరీ అసోసియేట్‌ల సంక్షేమం కోసం 'సమ్మాన్' పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని కూడా అమెజాన్ ప్రారంభించింది. ఇటీవల ప్రకటించిన 30 కోట్ల డాలర్ల పెట్టుబడిలో భాగాన్ని ఈ కార్యక్రమం విస్తరణకు వినియోగించనుంది. ఇందులో డెలివరీ సిబ్బంది పిల్లలకు విద్యా స్కాలర్‌షిప్‌లు, ఆరోగ్య, జీవిత బీమా, ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రాప్యత, ఆర్థిక చేరిక కార్యక్రమాలు, రోడ్డు భద్రతా చర్యలు వంటి పలు ప్రయోజనాలు అందించనున్నారు. అలాగే ఈ ఏడాదిలో 'ఆశ్రయ్' విశ్రాంతి కేంద్రాల సంఖ్యను 250కు పెంచి, పరిశ్రమలోని అన్ని డెలివరీ అసోసియేట్‌లకు అందుబాటులో ఉంచనున్నట్లు అమెజాన్ వెల్లడించింది.

# 'టాటా' భారీ ప్లాన్: అయిదేళ్లలో రూ.40,000 కోట్ల పెట్టుబడి




**న్యూఢిల్లీ:** దేశీయ ఆటోమొబైల్ దిగ్గజం టాటా మోటార్స్ ప్యాసింజర్ వెహికల్స్ లిమిటెడ్ (టీఎంపీవీ) వచ్చే అయిదేళ్లలో రూ.37,500 కోట్ల నుంచి రూ.40,000 కోట్ల వరకు పెట్టుబడులు పెట్టాలని నిర్ణయించింది. 2031 ఆర్థిక సంవత్సరం (ఎఫ్‌వై31) నాటికి దేశీయ ప్యాసింజర్ వాహనాల మార్కెట్లో 20 శాతం వాటాను సాధించడంతో పాటు వార్షిక విక్రయాలను ప్రస్తుత 6.4 లక్షల యూనిట్ల స్థాయి నుంచి 12 లక్షల యూనిట్లకు పైగా పెంచాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇన్వెస్టర్ల సమావేశంలో టాటా మోటార్స్ ప్యాసింజర్ అండ్ ఎలక్ట్రిక్ వెహికల్స్ మేనేజింగ్ డైరెక్టర్, సీఈవో శైలేష్ చంద్ర ఈ వివరాలను వెల్లడించారు.

**ఆరు కొత్త మోడళ్లు.. ఉత్పత్తి సామర్థ్యం పెంపు**

కంపెనీ ప్రస్తుతం ఏడాదికి 9 లక్షల వాహనాల ఉత్పత్తి సామర్థ్యాన్ని కలిగి ఉంది. రానున్న 2--3 ఏళ్లలో అదనంగా మరో 4 లక్షల యూనిట్ల సామర్థ్యాన్ని జోడించి మొత్తం ఉత్పత్తి సామర్థ్యాన్ని 13 లక్షల యూనిట్లకు పెంచనున్నట్లు శైలేష్ చంద్ర తెలిపారు. అలాగే ఎఫ్‌వై31 నాటికి ఆరు కొత్త మోడల్ శ్రేణులను మార్కెట్లోకి తీసుకురానుంది. దీంతో కంపెనీ మొత్తం మోడల్ శ్రేణుల సంఖ్య ప్రస్తుతం ఉన్న తొమ్మిది నుంచి 15కు చేరనుంది. అధిక వృద్ధి అవకాశాలు ఉన్న విభాగాలతో పాటు ఇప్పటివరకు ప్రవేశించని కొత్త ఈవీ విభాగాల్లోనూ ఈ మోడళ్లు అందుబాటులోకి రానున్నాయి.

**పోర్ట్‌ఫోలియోలో 30% ఈవీ వాటా లక్ష్యం**

భవిష్యత్తు అంతా మల?ట--పవర్‌ట్రెయిన్ (ఈవీ, సీఎన్‌జీ, పెట్రోల్/డీజిల్) దేనని శైలేష్ చంద్ర స్పష్టం చేశారు. ఎఫ్‌వై31 నాటికి టాటా మోటార్స్ తన సొంత పోర్ట్‌ఫోలియోలో 30 శాతం ఈవీ భాగస్వామ్యాన్ని సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకోసం 10 ఈవీ మోడళ్లను అందుబాటులోకి తీసుకురానుంది. రాబోయే రోజుల్లో కంపెనీ సాధించే అదనపు విక్రయాల్లో ఈవీ, సీఎన్‌జీ వాహనాలదే కీలక పాత్ర కానుంది. "ఎఫ్‌వై20 నుంచి ఎఫ్‌వై26 మధ్య కంపెనీ మార్కెట్ వాటా 9 శాతం పాయింట్లు పెరిగిందని, ఎఫ్‌వై26 నుంచి ఎఫ్‌వై31 మధ్య మరో 5--6 శాతం పాయింట్ల వృద్ధితో 20 శాతం మార్కెట్ వాటాను చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నాము" అని శైలేష్ చంద్ర తెలిపారు.

**ఆటో పరిశ్రమ అంచనాలు**

దేశీయ ప్యాసింజర్ వాహనాల మార్కెట్ ఎఫ్‌వై26 లోని 47 లక్షల యూనిట్ల నుండి ఎఫ్‌వై31 నాటికి 64 లక్షల యూనిట్లకు పెరుగుతుందని శైలేష్ చంద్ర అంచనా వేశారు. కొనుగోలుదారుల ఆదాయాలు పెరగడం, ఆధునిక సాంకేతికత తోడవ్వడంతో ప్రస్తుతం ఉన్న కార్ల సగటు ధర రూ.11--12 లక్షల నుండి ఎఫ్‌వై 31 నాటికి రూ.15 లక్షలకు చేరనుందన్నారు. దేశీయంగా ఈవీ విక్రయాలు ఎఫ్‌వై31 నాటికి 10.11 లక్షల యూనిట్లకు (మొత్తం మార్కెట్లో 15--20% వాటా) చేరుకుంటాయని అభిప్రాయపడ్డారు. కాగా, గత ఆర్థిక సంవత్సరంలో 2.2 లక్షలుగా ఉన్న ఈవీ విక్రయాలు ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగింపు నాటికి 3.5 లక్షల యూనిట్లకు చేరుకోవచ్చని శైలేష్ చంద్ర తెలిపారు.

## భారీ లాభాలతో ముగిసిన స్టాక్ మార్కెట్‌లు..

# ఐటీ, బ్యాంకింగ్, రియల్టీ షేర్లలో బలంగా కొనుగోళ్లు



దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు బుధవారం భారీ లాభాలతో ముగిశాయి. ముఖ్యంగా ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ రియల్టీ రంగాల షేర్లలో బలమైన కొనుగోళ్లు జరగడంతో మార్కెట్లు లాభాల బాట పట్టాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి, సెన్సెక్స్ 790.54 పాయింట్లు లాభపడి 76,991.22 వద్ద స్థిరపడింది. నిఫ్టీ (టీఅట్‌ఎ) 197.55 పాయింట్లు పెరిగి 24,021.65 వద్ద ముగిసింది. ట్రేడింగ్ సెషన్ ఆరంభం నుంచే మార్కెట్లలో సానుకూల సెంటిమెంట్ కనిపించింది. కీలక రంగాల్లో ఇన్వెస్టర్లు షేర్లను కొనుగోలు చేయడంతో సూచీలు మంచి లాభాలను నమోదు చేశాయి. నిఫ్టీలో ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, ట్రెంట్ షేర్లు అత్యధికంగా లాభపడి టాప్ గెయినర్స్‌గా నిలిచాయి. రంగాల వారీగా చూస్తే, నిఫ్టీ ఐటీ, నిఫ్టీ రియల్టీ సూచీలు రెండు శాతానికిపైగా లాభపడి మార్కెట్ ర్యాలీని నడిపించాయి. నిఫ్టీ బ్యాంక్, నిఫ్టీ ప్రైవేట్ బ్యాంక్ సూచీలు కూడా మంచి లాభాలను నమోదుచేశాయి. అయితే నిఫ్టీ ఆటో, నిఫ్టీ మెటల్ సూచీలు నష్టాలతో ముగిశాయి. లాభాల స్వీకరణ కారణంగా ఈ రంగాల్లో అమ్మకాల ఒత్తిడి కనిపించింది. బ్రాడర్ మార్కెట్లలో నిఫ్టీ మిడ్‌క్యాప్ 0.10 శాతం, స్మాల్‌క్యాప్ 0.39 శాతం స్వల్ప లాభాలతో సరిపెట్టుకున్నాయి. టెక్నికల్ నిపుణుల ప్రకారం.. నిఫ్టీకి 24,100 స్థాయివద్ద తక్షణ ప్రతిఘటన ఎదురవుతోంది. దీనిని అధిగమిస్తే బుల్లిష్ ట్రెండ్ కొనసాగి 24,200, ఆపై 24,400 స్థాయిలకు చేరే అవకాశం ఉంది. మరోవైపు 24,000 మార్క్ తక్షణ మద్దతుగా, 23,900-23,800 జోన్ కీలక సపోర్ట్‌గా పనిచేస్తుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

## వన్డే బ్యాటర్లలో గిల్‌కు రెండో ర్యాంక్..

# టెస్టు బౌలర్లలో బుమ్రాతో సమంగా హెన్రీ

**దుబాయ్:** మేటి వన్డే బ్యాటర్ల జాబితాను ఐసీసీ రిలీజ్ చేసింది. భారత కెప్టెన్ శుభమన్ గిల్ ఆ ర్యాంకుల్లో రెండో స్థానంలో నిలిచాడు. ఇక టెస్టు బౌలింగ్ ర్యాంకుల్లో టాప్ ప్లేస్‌లో ఉన్న జస్ప్రీత్ బుమ్రాకు సమంగా కివీస్ బౌలర్ మ్యాచ్ హెన్రీ వచ్చేశాడు. ఆ ఇద్దరూ ఇప్పుడూ టెస్టు బౌలింగ్ ర్యాంక్‌లో సమంగా ఉన్నారు. ఇక వన్డే బ్యాటింగ్‌లో కివీస్ బ్యాటర్ డారెల్ మిచెల్ తొలి స్థానంలో ఉన్నాడు. గిల్, మిచెల్ మధ్య 24 రేటింగ్ పాయింట్స్ తేడా ఉన్నది. ఇటీవల ఆఫ్ఘనిస్తాన్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో గిల్ అద్భుతంగా రాణించాడు. దీంతో అతని ర్యాంకు మెరుగుపడింది. ఇక ఆఫ్ఘన్‌తో జరిగిన మూడో వన్డేలో అతనికి బ్యాటింగ్ రాలేదు. ఆ మ్యాచ్‌లో ఇండియా 9 వికెట్ల తేడాతో నెగ్గింది. ఇక రెండు వన్డేల్లో అతను 84, 154 రన్స్ స్కోరు చేశాడు. ఇషాన్ కిషణ్ 21 స్థానాలను దాటి ప్రస్తుతం 43వ ర్యాంక్‌కు చేరుకున్నది. వన్డే బౌలర్లలో అర్షదీప్ సింగ్ 22, ప్రసిద్ధ కృష్ణ 58, వాషింగ్టన్ సుందర్ 71వ స్థానంలో ఉన్నారు. ఆఫ్ఘనిస్థాన్‌తో సిరీస్‌లో ఆడని కోహ్లి ప్రస్తుతం మూడవ స్థానంలో ఉన్నాడు. ఇక రోహిత్ శర్మ నాలుగో స్థానంలో కొనసాగుతున్నాడు. ఇక టెస్టుల్లో కివీస్ బౌలర్ మ్యాట్ హెన్రీ దూసుకొస్తున్నాడు. బుమ్రాతో కలిసి అతను నెంబర్ వన్ స్థానాన్ని ఆక్రమించేశాడు. ఇంగ్లండ్‌తో జరిగిన రెండో టెస్టులో అతను అద్భుతంగా బౌలింగ్ చేశాడు.



సుమారు 36 ఏళ్ల తర్వాత మళ్లీ కివీస్ బౌలర్ టాప్ ర్యాంకులో నిలిచాడు. గతంలో జాక్ కోవ్, రిచర్డ్ హాడ్లీ ఆ అగ్రస్థానానికి చేరుకున్నారు. ఇంగ్లండ్‌తో జరిగిన రెండో టెస్టులో మ్యాట్ హెన్రీ 11 వికెట్లు తీసుకున్నాడు.

# మహిళా క్రికెట్‌కు భారీ బూస్ట్.. ఐసీసీ మార్గదర్శకాలపై సచిన్ హర్షం

మహిళా క్రికెటర్ల కోసం అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ ప్రవేశపెట్టిన నూతన మార్గదర్శకాలపై క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ హర్షం వ్యక్తంచేశారు. ప్రసవానంతరం మహిళా క్రీడాకారిణులు తిరిగి మైదానంలోకి అడుగుపెట్టేందుకు రూపొందించిన ఈ నిబంధనలు, మహిళా క్రికెట్‌కు భారీ ఊతమని ఆయన అభివర్ణించారు. మాతృత్వం, వృత్తిగత కెరీర్‌ను సమన్వయం చేసుకునేందుకు ఈ మార్గదర్శకాలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. ఐసీసీ తాజాగా 'రిటర్న్ టు ప్లే పోస్ట్-ప్రెగ్నెన్సీ గైడ్‌లైన్స్'ను విడుదల చేసింది. గర్భధారణకు ముందు, గర్భధారణ సమయంలో, ప్రసవం తర్వాత క్రీడాకారిణుల శారీరక, మానసిక ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఆరు దశల విధానాన్ని ఇందులో పొందుపరిచారు. ప్రపంచవ్యాప్తంగా మహిళా క్రికెటర్ల కోసం ఒక నిర్దిష్ట కార్యాచరణను రూపొందించడం ఇదే తొలిసారి. మాతృత్వం కారణంగా ఏ క్రీడాకారిణి కూడా తన దేశానికి ప్రాతినిధ్యం వహించే అవకాశాన్ని కోల్పోకూడదనే ఉద్దేశంతోనే ఈ మార్గదర్శకాలను తీసుకొచ్చినట్లు ఐసీసీ ఛైర్మన్ జై షా తెలిపారు. గతంలో చాలామంది క్రీడాకారిణులు కుటుంబ బాధ్యతల నిమిత్తం కెరీర్ మధ్యలోనే వీడ్కోలు పలకాల్సి వచ్చేది. ఈ నూతన విధానం ప్రతిభావంతులైన క్రీడాకా రిణులు ఆటలో సుదీర్ఘకాలం కొనసాగేందుకు తోడ్పడుతుందని ఆయన ఆకాంక్షించారు.



## స్పోర్ట్స్

### శతక్కొట్టిన హర్షిత్ చౌదరి.. బోణీ కొట్టిన వరంగల్




తెలంగాణ టీ20 లీగ్-2026 (టీజీ20)లో మూడో శతకం నమోదైంది. వరంగల్ వారియర్స్ ఓపెనర్ హర్షిత్ చౌదరి శతక్కొట్టాడు. ఖమ్మం ఏసెస్‌తో బుధవారం నాటి మ్యాచ్‌లో 48 బంతుల్లో హర్షిత్ వంద పరుగుల మార్కు అందుకున్నాడు. అతడి శతక ఇన్నింగ్స్‌లో తొ మ్మిది ఫోర్లు, ఆరు సిక్సర్లు ఉన్నాయి.

**వరంగల్‌కు తొలుత ఓటమి**

కాగా జూన్ 21న టీజీ20 లీగ్ మొదలైన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో వరంగల్ వారియర్స్ కెప్టెన్ అమన్ రావు లీగ్‌లో తొలి సెంచరీ నమోదు చేశాడు. ఉప్పల్ వేదికగా సోమవారం మెదక్ ఫాల్కన్స్‌పై 32 బంతుల్లోనే శతక్కొట్టాడు. తద్వారా లీగ్‌లో మొట్టమొదటి సెంచరీని తన పేరిట లిఖించుకున్నాడు ఈ కరీంనగర్ అబ్బాయి. అయితే, ఆ వెంటనే మెదక్ సారథి తిలక్ వర్మ కూడా సెంచరీ చేసి.. లీగ్‌లో రెండో శతకం నమోదు చేయడంతో పాటు.. వరంగల్‌పై తన జట్టుకు విజయం అందించాడు.


**ఖమ్మం స్కోరు 202**

తాజాగా తమ రెండో మ్యాచ్‌లో భాగంగా ఖమ్మం ఏసెస్‌ను ఎదుర్కొన్న వరంగల్.. టాస్ గెలిచి తొలుత బౌలింగ్ ఎంచుకుంది. ఈ క్రమంలో బ్యాటింగ్‌కు దిగిన ఖమ్మం 19.2 ఓవర్లలో 202 పరుగులకు ఆలౌట్ అయింది. ఖమ్మం బ్యాటర్లలో మయాంక్ గుప్త (54), మికిల్ జైస్వాల్ (54) అర్ధ శతకాలతో రాణించారు.

**చెలరేగిన హర్షిత్.. వరంగల్ బోణీ**

వరంగల్ బౌలర్లలో మహ్మద్ అబ్దుల్ మాలిక్, అభిషేక్ చెరో మూడు వికెట్లు కూల్చగా.. క్రాంతి పల్లెపాటి రెండు, హుసేన్ ఒక వికెట్ తమ ఖాతాలో వేసుకున్నారు. అనంతరం లక్ష్య ఛేదనకు దిగిన వరంగల్ ఆదిలోనే కెప్టెన్ అమన్‌రావు (7) వికెట్ కోల్పోగా.. మరో ఓపెనర్ హర్షిత్ చౌదరి శతకంతో చెలరేగాడు. మొత్తంగా 62 బంతులు ఎదుర్కొన్న హర్షిత్ పదకొండు ఫోర్లు, ఏడు సిక్సర్ల సాయంతో 121 పరుగులు చేశాడు. మిగిలిన వారిలో రిషికేత్ సిసోడియా (27) మాత్రమే చెప్పుకోదగ్గ స్కోరు చేశాడు. ఇక ఆఖరి వరకు అజేయంగా నిలిచి సిక్సర్‌తో వరంగల్‌ను విజయతీరాలకు చేర్చాడు హర్షిత్ చౌదరి. ఫలితంగా 18.5 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించిన వరంగల్.. ఖమ్మంపై ఐదు వికెట్ల తేడాతో (208-5) విజయం సాధించింది. ఇక సీజన్‌లో వరంగల్‌కు ఇదే తొలి గెలుపు. టీమిండియా స్టార్ మహ్మద్ సిరాజ్ వరంగల్ జట్టుతో పాటు స్టేడియానికి వచ్చినప్పటికీ.. అతడు విశ్రాంతి తీసుకున్నాడు. తదుపరి మ్యాచ్‌లో వరంగల్ తరఫున సిరాజ్ బరిలో దిగనున్నాడు.

తెలుగు జ్యోతి
అనుక్షణం జనం కోసం జాతీయ దినపత్రిక



# ‘మాట్లాడినా తప్పే, మౌనంగా ఉన్నా తప్పే’.. ట్రోలింగ్‌పై రజినీకాంత్ అసహనం!

తనపై జరుగుతున్న ట్రోలింగ్ గురించి అసహనం వ్యక్తం చేశాడు నటుడు సూపర్ స్టార్ రజనీకాంత్. తాజాగా చెన్నైలో జరిగిన ‘ధర్మన్’ సినిమా లాంచ్ కార్యక్రమంలో మాట్లాడిన ఆయన, బహిరంగంగా మాట్లాడాలంటే ఇప్పుడు భయంగా ఉందని చెప్పారు. తాను మాట్లాడినా సమస్యే, మౌనంగా ఉన్నా సమస్యే అవుతోందని రజినీకాంత్ ఆవేదన వ్యక్తం చేశారు. వేదికపైకి మాట్లాడమని పిలిస్తే భయంగా ఉందని, ఎందుకంటే తాను మాట్లాడితే అది తనకు కాకపోయినా మీకు సమస్య అవుతుందని ఆయన అన్నారు. ఒకవేళ మౌనంగా ఉంటే మౌనంగా ఎందుకు ఉన్నాడు అని ఎగతాళి చేస్తారని చెప్పారు. అదే మాట్లాడితే ఇప్పుడు ఎందుకు మాట్లాడాడు, అసలు మాట్లాడకుండా ఉండాల్సింది అని విమర్శిస్తారని తెలిపారు.వీశీజఅవం ఇక చాలా ఏళ్ల తర్వాత తనకు ఒక విషయం అర్థమైందని, మనల్ని ఇష్టపడని వాళ్లకు మనం ఏం చేసినా నచ్చదని, ఇష్టపడేవాళ్లు మనం ఏం చేసినా నచ్చుతుందని అనుకోవడం మూర్ఖత్వమని రజినీ అన్నారు. ప్రతి ఒక్కరూ మనల్ని మెచ్చుకుంటారని ఆశించడం సరికాదని, జాగ్రత్తగా ఉండాలని ఆయన సూచించారు. ఇక సినిమాల విషయానికి వస్తే, రజినీకాంత్ ‘ధర్మన్’ చిత్ర షూటింగ్ గురువారం నుంచి ప్రారంభించబోతున్నారు. ఈ సినిమాను కమల్ హాసన్ నిర్మిస్తుండగా అశ్వత్ మారిముత్తు దర్శకత్వం వహించబోతున్నాడు.






# బోనీ కపూర్ ఇంట పెళ్లి సందడి.. జాన్వీ అక్క వెడ్డింగ్ వేడుకలు ప్రారంభం

బాలీవుడ్‌లో మరో స్టార్ వెడ్డింగ్‌కు రంగం సిద్ధమైంది. ప్రముఖ నిర్మాత బోనీ కపూర్ కుటుంబంలో పెళ్లి బాజాలు మోగుతున్నాయి. ఆయన పెద్ద కుమార్తె అన్షులా కపూర్ వివాహ వేడుకలు ముంబైలో ఘనంగా ప్రారంభమయ్యాయి. తన లాంగ్‌టైమ్ బాయ్‌ఫ్రెండ్ రోహన్ థక్కర్‌తో అన్షులా త్వరలోనే వివాహ బంధంలోకి అడుగుపెట్టనుండగా, ప్రస్తుతం ప్రీ వెడ్డింగ్ వేడుకలు కుటుంబ సభ్యుల మధ్య సందడిగా సాగుతున్నాయి.గత ఏడాది న్యూయార్క్‌లో సన్నిహితుల సమక్షంలో నిశ్చితార్థం చేసుకున్న అన్షులా–రోహన్ జంట ఇప్పుడు జూలై 6న పెళ్లి పీటలెక్కబోతోంది. దీంతో కపూర్ కుటుంబంలో ఇప్పటికే పెళ్లి సందడి మొదలైంది. ఈ వివాహ వేడుకల తొలి కార్యక్రమంగా ముంబైలో సంప్రదాయబద్ధంగా ‘మాతా కీ చౌకీ’ పూజను నిర్వహించారు. వరుడు రోహన్ థక్కర్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో జరిగిన ఈ పూజలో ఇరు కుటుంబాల సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దిగిన ఫొటోలను అన్షులా సోషల్ మీడియాలో పంచుకుంటూ, “ప్రేమ, కుటుంబం, దేవుని ఆశీస్సులతో మా కొత్త ప్రయాణం ప్రారంభమవుతోంది” అంటూ భావోద్వేగ పోస్ట్ చేసింది.అన్షులా పెళ్లి వేడుకల్లో అన్నయ్య అర్జున్ కపూర్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నారు. తల్లి మోనా శౌరీ కపూర్ మరణం తర్వాత అన్షులాకు అర్జున్ కపూరే అండగా నిలిచారు. చెల్లెలి బాధ్యతలను తన భుజాలపై వేసుకుని కుటుంబానికి పెద్దగా వ్యవహరించిన అర్జున్, ఇప్పుడు ఆమె పెళ్లి ఏర్పాట్లను కూడా దగ్గరుండి చూసుకుంటున్నారు. ఒకప్పుడు బోనీ కపూర్ రెండో భార్య శ్రీదేవి కుమార్తెలైన జాన్వీ కపూర్, ఖుషీ కపూర్‌లతో అర్జున్, అన్షులాల మధ్య పెద్దగా అనుబంధం లేదనే వార్తలు వినిపించేవి. అయితే శ్రీదేవి మరణం తర్వాత ఈ నలుగురు తోబుట్టువులు మరింత దగ్గరయ్యారు. ఇప్పుడు అన్షులా పెళ్లి వేడుకల్లో ఆ అనుబంధం స్పష్టంగా కనిపిస్తోంది.జాన్వీ కపూర్, ఖుషీ కపూర్‌లు పెళ్లి ఏర్పాట్లలో చురుకుగా పాల్గొంటూ అక్కకు అండగా నిలుస్తున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి సందడి చేస్తూ, డాన్స్‌లు చేస్తూ వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా మారారు. సోనమ్ కపూర్, రియా కపూర్‌లతో కలిసి ఒకే ఫ్రేమ్‌లో కనిపించిన ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.ఇటీవల నిర్వహించిన ప్రత్యేక డిన్నర్ వేడుకకు సంజయ్ కపూర్, మహీప్ కపూర్‌తో పాటు కపూర్ కుటుంబ సభ్యులందరూ హాజరయ్యారు. బాలీవుడ్ నెక్స్ట్ జనరేషన్ సెలబ్రిటీలు కూడా ఈ వేడుకల్లో సందడి చేశారు.

# ‘వారణాసి’ షూట్‌కు బ్రేక్ ఇచ్చిన మహేష్ బాబు... జూలై నుంచి మళ్లీ సెట్స్‌లోకి!



సూపర్ స్టార్ మహేష్ బాబు, దర్శకధీరుడు రాజమౌళి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక చిత్రం ‘వారణాసి’పై దేశవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొన్నాయి. పాన్ వరల్డ్ స్థాయిలో రూపొందుతున్న ఈ సినిమాకు సంబంధించిన ప్రతి అప్‌డేట్ అభిమానుల్లో ఆసక్తిని పెంచుతోంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్‌లో బిజీగా ఉన్న మహేష్ బాబు తాజాగా చిన్న విరామం తీసుకుని కుటుంబ సభ్యులతో కలిసి వెకేషన్‌కు వెళ్లడం చర్చనీయాంశంగా మారింది. రీసెంట్‌గా హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో మహేష్ బాబు తన భార్య నమ్రత, కుమారుడు గౌతమ్, కుమార్తె సితారలతో కలిసి కనిపించారు. ఎయిర్‌పోర్ట్‌లో కుటుంబంతో కలిసి కనిపించిన వీడియోలు, ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. దీంతో ‘వారణాసి’ షూటింగ్‌కు మహేష్ బాబు తాత్కాలికంగా బ్రేక్ ఇచ్చినట్లు స్పష్టమైంది. సినీ వర్గాల సమాచారం ప్రకారం, మహేష్ బాబు జూలై 1, 2026 నుంచి మళ్లీ ‘వారణాసి’ షూటింగ్‌లో పాల్గొననున్నారని తెలుస్తోంది. వరుసగా నెలల తరబడి షూటింగ్‌లో పాల్గొన్న అనంతరం కుటుంబంతో కొంత సమయం గడపాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. ఇక ఈ చిత్రంలో మహేష్ బాబు పాత్రల గురించి వస్తున్న వార్తలు అభిమానుల్లో మరింత ఆసక్తిని పెంచుతున్నాయి. ఈ సినిమాలో ఆయన ‘రుద్ర’ పాత్రలో కనిపించడమే కాకుండా, శ్రీరాముడి పాత్రలో కూడా ద్విపాత్రాభినయం చేస్తున్నారనే ప్రచారం జరుగుతోంది. ముఖ్యంగా యాక్షన్ ఎపిసోడ్లు, అడ్వెంచర్ సన్నివేశాలు సినిమా ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయని టాక్ వినిపిస్తోంది. బాలీవుడ్ స్టార్ హీరోయిన్ ప్రియాంక ఈ చిత్రంలో ‘మందాకిని’ పాత్రలో కనిపించనున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఆమె పాత్ర కూడా కథలో కీలకంగా ఉండబోతుందని సినీ వర్గాలు చెబుతున్నాయి. భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాత కె.ఎల్. నారాయణ నిర్మిస్తుండగా, ఎస్ఎస్ కార్తికేయ కూడా నిర్మాణ బాధ్యతల్లో కీలక పాత్ర పోషిస్తున్నారు. సుమారు రూ.1300 కోట్లకు పైగా బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ చిత్రం భారతీయ సినీ చరిత్రలోనే అత్యంత ఖరీదైన ప్రాజెక్టులలో ఒకటిగా నిలవనుంది. ఈ చిత్రానికి సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణి స్వరాలు సమకూరుస్తుండగా, కథను విజయేంద్ర ప్రసాద్ అందిస్తున్నారు. ప్రముఖ దర్శకుడు దేవా కట్టా సంభాషణలు రాస్తున్నారు. రాజమౌళి విజన్‌కు అనుగుణంగా అత్యున్నత సాంకేతిక ప్రమాణాలతో ఈ సినిమా తెరకెక్కుతోంది. ముఖ్యంగా ఈ చిత్రాన్ని పూర్తిగా ఐమాక్స్ ఫార్మాట్‌లో చిత్రీకరిస్తున్నట్లు సమాచారం.

# రూ.100 కోట్లతో రాపో23

### రామ్ పోతినేని పాన్ ఇండియా ప్లాన్, టాప్ టీమ్ ఫిక్స్!

యంగ్ అండ్ ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని కెరీర్‌లోనే అత్యంత ప్రతిష్టాత్మకంగా రాపో23 చిత్రం తెరకెక్కబోతున్నట్లు సమాచారం. రాపో సినిమాటిక్స్ బ్యానర్‌పై నిర్మాత కృష్ణ పోతినేని ఎక్కడా రాజీ పడకుండా ఈ సినిమాను పాన్ ఇండియా స్థాయిలో భారీగా నిర్మిస్తున్నారు. రామ్ ఇమేజ్‌ను నెక్స్ట్ లెవెల్‌కు తీసుకెళ్లేలా ఈ ప్రాజెక్ట్‌ను అత్యున్నత నిర్మాణ విలువలతో, భారీ స్కేల్‌లో ప్లాన్ చేశారు. ఇప్పటివరకు రామ్ కెరీర్‌లో చేయని విధంగా యాక్షన్, ఎమోషన్, గ్రాండియర్ కలబోసిన కథాంశంతో ఈ సినిమా రూపొందుతోంది. ఇండస్ట్రీ వర్గాల సమాచారం ప్రకారం.. ఈ చిత్రం కోసం ఏకంగా రూ.100 కోట్ల బడ్జెట్‌ను కేటాయించినట్లు తెలుస్తుంది. దీంతో టాలీవుడ్‌లోనే అత్యంత ఖరీదైన సినిమాల్లో ఒకటిగా రాపో23 నిలవనుంది. బడ్జెట్‌కే తగ్గట్టుగా ఈ సినిమా కోసం ఇండియన్ సినిమాలోని టాప్ టెక్నీషియన్స్‌ను రంగంలోకి దించబోతున్నారు. నేషనల్ అవార్డు గ్రహీత, స్టార్ సినిమాటోగ్రాఫర్ తిరు ఈ చిత్రానికి విజువల్స్ అందిస్తుండగా, హాలీవుడ్ రేంజ్ యాక్షన్‌కు కేరాఫ్ అడ్రస్ అయిన పీటర్ హెయిన్ హై వోల్టేజ్ ఫైట్ సీక్వెన్స్‌లను డిజైన్ చేస్తున్నారు. ఇప్పటికే పీటర్ హెయిన్ టీమ్‌తో భారీ యాక్షన్ బ్లాక్స్‌కు సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ పనులు మొదలయ్యాయి. ఇక ప్రముఖ ప్రొడక్షన్ డిజైనర్ ఎ.ఎస్. ప్రకాష్ ఆధ్వర్యంలో హైదరాబాద్ శివార్లలో భారీ సెట్స్ నిర్మాణం శరవేగంగా జరుగుతోంది. ఒక సిటీ సెట్‌తో పాటు కీలకమైన యాక్షన్ ఎపిసోడ్స్ కోసం స్పెషల్ సెట్స్ వేస్తున్నారు. కళ్లు చెదిరే యాక్షన్ ఎపిసోడ్స్, రిచ్ ప్రొడక్షన్ డిజైన్, వరల్డ్ క్లాస్ టెక్నీషియన్స్ కలయికలో వస్తున్న రాపో23 రామ్ పోతినేని కెరీర్‌లో గేమ్ ఛేంజర్ అవుతుందని చిత్ర వర్గాలు ధీమా వ్యక్తం చేస్తున్నాయి. ఈ చిత్రంలో నటించే ఇతర నటీనటులు, హీరోయిన్, మ్యూజిక్ డైరెక్టర్ వివరాలను మేకర్స్ త్వరలోనే అధికారికంగా ప్రకటించనున్నారు. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు చివరి దశలో ఉండగా, త్వరలోనే రెగ్యులర్ షూటింగ్ మొదలుకానుంది.



# ‘ఛావా’ దర్శకుడి కొత్త ప్రయోగం.. శ్రద్ధ కపూర్ ‘ఈత’ టీజర్ విడుదల!

బాలీవుడ్ స్టార్ హీరోయిన్ శ్రద్ధా కపూర్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం ‘ఈత’ అధికారిక టీజర్ విడుదలైంది. ‘ఛావా’ చిత్రంతో భారీ విజయాన్ని అందుకున్న దర్శకుడు లక్ష్మణ్ ఉటేకర్ ఈ బయోపిక్ డ్రామాకు దర్శకత్వం వహిస్తున్నారు. మహారాష్ట్రకు చెందిన ప్రముఖ జానపద, లావణి నృత్య కళాకారిణి విఠాబాయి నారాయణగాంకర్ జీవిత కథ ఆధారంగా ఈ సినిమా రూపొందుతోంది. దినేష్ విజన్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో రణదీప్ హుడా కీలక పాత్ర పోషిస్తున్నారు. తాజాగా విడుదలైన టీజర్‌లో శ్రద్ధా కపూర్ మునుపెన్నడూ చూడని పాత్రలో కనిపించి ఆకట్టుకున్నారు. గర్భవతిగా ఉండి కూడా స్టేజ్ పై నృత్యం చేయడం, ప్రసవ వేదన అనుభవిస్తూనే కళ కోసం రంగస్థలంపైకి రావడం వంటి భావోద్వేగ సన్నివేశాలు టీజర్‌లో హైలైట్‌గా నిలిచాయి. ‘మంచంపై పడి చనిపోతే నన్ను ఒక నిస్సహాయురాలిగా గుర్తుంచుకుంటారు. అదే నృత్యం చేస్తూ చనిపోతే ఒక చరిత్రగా నిలిచిపోతాను’ అంటూ శ్రద్ధా కపూర్ చెప్పే డైలాగ్ రోమాలు నిక్కబొడుస్తున్నాయి. ఇక ఈ చిత్రం 2026 ఆగస్టు 28న థియేటర్లలో విడుదల కానుంది. టీజర్ ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా ట్రెండ్ అవుతోంది.



Printer, publisher and Owned by DUVVALA SHEKAR YADAV, Published from PLOT NO, 427, H NO 6-1-4, PRASHANTH NAGAR, MIYAPUR, HYDERABAD, TELANGANA - 500049.
Printed from NALIVELI EXPRESS, MAIN ROAD, PATTIKONDA, KURNOOL, ANDHRA PRADESH - 518380. Editor: DUVVALA SHEKAR YADAV, PRGI NO TGTEL/25/A2223